Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 121, పేజీలు - 08

శనివారం, జూలై 22, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

MAHESH KUMAR KOVURY
CELL 9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA



## నీటిని ఎత్తడం..
# సముద్రంలోకి వదలడం

**- 80 వేల కోట్లు పెట్టి కట్టింది ఇందుకేనా.?**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** పనిగల్ల మేస్త్రి ఇల్లు కడితే కుక్క తోక తగిలి కూలిందట, ఈ సామెత తీరుగానే ఉంది కాళేశ్వరం ఎత్తిపోతల పథకం పనితీరు. 80,000 కోట్ల ఖర్చుతో నిర్మించిన ఈ ఎత్తిపోతల పథకం మానవ అద్భుతమైన నిర్మితమని బీఆర్ఎస్ డబ్బా కొడుతుంది. ఆ దినపత్రిక కీర్తించే తీరు చెప్ప వశం కాదు. మొన్నటి దాకా కాళేశ్వరం తెలంగాణ జీవనాడి అని స్తుతించింది. కరువు కాలంలోనూ కాళేశ్వరం ఆదుకుంటున్నదని డబ్బా కొట్టింది. కానీ ఇప్పుడు వర్షాలు కురుస్తుండటంతో ఆ పత్రిక చెప్పింది సొల్లని, పాలకులు వల్లె వేసింది ఝూఠా అని మరోసారి తేలింది.

**ఎత్తిపోతలే చిత్రవిచిత్రం**

వర్షాలు ఆలస్యం కావడంతో కింది నుంచి నీటిని పైకి ఎత్తిపోస్తున్నారు. వర్షాలు పడగానే ఆ నీటిని మళ్లీ కిందికి గోదాట్లోకే వదలుతున్నారు. ప్రతీ ఏటా ఇదే తంతు. ఫలితంగా కాళేశ్వరం ఎత్తిపోతలు విచిత్రంగా మారాయి. ఈ ఏడాది వర్షాలు ఆలస్యం కావటం, ఎల్ నీనో ముప్పు ఉందని వార్తలు వచ్చాయి. ఫలితంగా ఈ ఏడాది కరవు తప్పదేమోననే సంకేతాలు వెలువడ్డాయి. ఈక్రమంలో కాళేశ్వరం ఎత్తిపోతల పథకం నుంచి నీటిని రాష్ట్రంలోని వివిధ జలాశయాలకు తరలించాలని ప్రభుత్వం ఆగమేఘాల మీద నిర్ణయించింది. ఈ మేరకు జూలై 9 నుంచి భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం

6లో ▶

## గుజరాత్ ప్రభుత్వానికి
# సుప్రీంకోర్టు నోటీసులు

- రాహుల్ పరువు నష్టం కేసులో కీలక మలుపు
- పూర్ణేష్ మోదీకి కూడా ఈ నోటీసులు పంపిన సుప్రీం
- 10 రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశాలు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** రాహుల్ గాంధీ పరువు నష్టం దావా కేసులో మరో కీలక పరిణామం జరిగింది. రాహుల్‌ని దోషిగా తేల్చడంపై 10రోజుల్లోగా వివరణ ఇవ్వాలని గుజరాత్ ప్రభుత్వానికి నోటీసులు ఇచ్చింది సుప్రీంకోర్టు. రాహుల్‌పై పిటిషన్ వేసిన పూర్ణేష్ మోదీకి కూడా ఈ నోటీసులు పంపింది. గుజరాత్ కోర్టు ఇచ్చిన తీర్పుని సవాలు చేస్తూ రాహుల్ గాంధీ వేసిన పిటిషన్‌పై విచారణ జరిపింది సుప్రీం ధర్మాసనం. ఈ పిటిషన్‌ని ఒకే వైపు నుంచి కాకుండా రాహుల్ వైపు నుంచి కూడా పరిశీలించాలని జస్టిస్ బీఆర్ గవాయ్ అభిప్రాయపడ్డారు. ఇప్పటికే రాహుల్ గాంధీ ఈ కేసు వల్ల 100 రోజులుగా ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. శిక్ష పడిన కారణంగా చివరి పార్లమెంట్ సమావేశాలకు ఆయన హాజరు కాలేకపోయారని ఇప్పుడు కొనసాగుతున్న సమావేశాలకూ వెళ్లేందుకు అర్హత లేకుండా పోయిందని వ్యాఖ్యానించారు. తదుపరి విచారణను ఆగస్టుకి వాయిదా వేసింది ధర్మాసనం. రాహుల్ గాంధీ తరపున అడ్వకేట్ అభిషేక్ సింఘ్వీ

6లో ▶

# లోబర్చుకుని పెళ్లి చేసుకోవడం, నాలుగేళ్లకు వదిలేయడం

**- అలాంటోడా వాలంటీర్లను విమర్శించేది**

- వెంకటగిరిలో సీఎం వైఎస్ జగన్ ఘాటు వ్యాఖ్యలు
- పవన్ వాలంటీర్లపై చేసిన కామెంట్స్‌కు కౌంటర్
- చంద్రబాబు, బాలయ్య, లోకేష్‌లపైనా విమర్శలు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** వాలంటీర్ల క్యారెక్టర్లను పవన్ కళ్యాణ్ తప్పుబట్టి వాళ్లను అవమానించడం సిగ్గు చేటన్నారు ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్. వాలంటీర్లు అమ్మాయిల్ని లోబర్చుకున్నారని విమర్శలు చేస్తున్నారని.. అమ్మాయిల్ని లోబర్చుకోవడం, పెళ్లిళ్లు చేసుకోవడం, కాపురాలు చేయడం, వదిలేయడం దత్తపుత్రుడి క్యారెక్టర్ అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పవన్ కళ్యాణ్ వాలంటీర్లపై చేసిన వ్యాఖ్యలకు తిరుపతి జిల్లా వెంకటగిరిలో జరిగిన వైఎస్సార్ నేతన్న నేస్తం నిధుల విడుదల తర్వాత జరిగిన సభలో స్ట్రాంగ్ కౌంటరిచ్చారు జగన్. దత్తపుత్రుడు అమ్మాయిలతో అక్రమ సంబంధం పెట్టుకుంటారు అమ్మాయిలను లోబర్చుకుని, వారిని పెళ్లి చేసుకొని,

6లో ▶

## తెలంగాణ బీజేపీ చీఫ్‌గా
# బాధ్యతలు స్వీకరించిన కిషన్ రెడ్డి



**కన్నీరు పెట్టుకున్న రాజగోపాల్ రెడ్డి**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ బీజేప అధ్యక్షుడిగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రెడ్డిబాధ్యతలు స్వీకరించారు. కిషన్ రెడ్డికి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ బాధ్యతలు అప్పగించారు. రాష్ట్ర అధ్యక్షుడిగా కిషన్ రెడ్డి బాధ్యతలు చేపట్టడం ఇది నాలుగోసారి కావడం విశేషం. ముందుగా నిర్ణయించిన శుభ ముహూర్తంలో 2023 జూలై 21న ఉదయం 11.45 గంటలకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు పార్టీ ముఖ్య నేతలతో కలిసి ఉదయం 7.30 గంటలకు భాగ్యలక్ష్మి ఆలయంలో కిషన్ రెడ్డి పూజలు నిర్వహించారు. అనంతరం ఉదయం 8.20 గంటలకు అంబర్ పేటలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు కిషన్ రెడ్డి. కిషన్ రెడ్డి

6లో ▶

## ముంపు ప్రాంతాలపై
# స్పెషల్ ఫోకస్ పెట్టండి

**- భారీ వర్షాలు, వరదలపై సమీక్షలో కేసీఆర్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ సహా తెలంగాణలో పలు జిల్లాల్లో వర్షాలు దంచికొడుతున్నాయి. వరద నీటితో పలు ప్రాంతాలు జలాశయాల్లా మారిపోయాయి. గోదావరి నది ఉప్పొంగి ప్రవహిస్తోందని మొదటి ప్రమాద హెచ్చరికను సైతం జారీ చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలోనూ వర్షాలతో వరద నీరు రోడ్లపై నిలిచిపోయి ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. ఈ క్రమంలో సీఎం కేసీఆర్ వర్షాలపై శుక్రవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ముంపు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్రావు, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, సీఎస్శాంతి కుమారి, పలు శాఖల ఉన్నతాధికారులు సమీక్షలో పాల్గొన్నారు. రాష్ట్రంలో వర్షాలు, నీటిపారుదల, ఆర్థిక, బీసీ శాఖలు, పౌర సరఫరాలు, పంచాయతీరాజ్ శాఖలపై సీఎం కేసీఆర్ సమీక్ష జరిపారు. ఫుడ్ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటు చేయాలని, ధాన్యం ఉత్పత్తి మేరకు ఫుడ్ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటుపై సీఎం కేసీఆర్ చర్చించారు. ముంపు ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని, వరద నీరు రోడ్లపై నిలవకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సచివాలయంతో పాటు, కలెక్టరేట్లో, ఎమ్మార్వో ఆఫీసులలో కంట్రోల్ రూంలను ఏర్పాటు చేసింది. సహాయక చర్యల కోసం హెలికాప్టర్లను, ఎన్డీఆర్ఎఫ్ దళాలను అందుబాటులో ఉంచాలని సీఎం కేసీఆర్ ఆదేశించారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు కంట్రోల్ రూం సహా హెలికాప్టర్లు సంబంధిత సహాయకచర్యలకు అవసరమయ్యే అన్ని ఏర్పాట్లు, భద్రాచలంలో సహాయక చర్యలకు ఏర్పాట్లపై కేసీఆర్ సమీక్షించారు.మరోవైపు గురువారం ఒక్కరోజు అత్యధికంగా 34.5 మిల్లీ మీటర్ల సగటు వర్షపాతం కురిసింది. రాష్ట్రంలో

6లో ▶

# అవినీతి ఆరోపణలు నిరూపించాలి

**- ఎంపీ అర్వింద్ కు కవిత 24 గంటల డెడ్ లైన్**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ పై ఎమ్మెల్సీ కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయనకు 24 గంటల సమయం ఇస్తున్నానని ఆలోపు తనపై చేసిన అవినీతి ఆరోపణలను నిరూపించాలని కవిత సవాల్ విసిరారు. నిరూపించకపోతే ఆయన ముక్కు నేలకు రాయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీలో అన్నీ సింహాలే ఉన్నాయని కానీ కొన్ని పార్టీల్లో మాత్రం

6లో ▶

# టీడీపీ సరికొత్త యాక్షన్ ప్లాన్

- వైసీపీకి చెక్ పెట్టేలా ప్లాన్
- నియోజకవర్గాల వారీగా కమిటీపై రిపోర్టులు
- టెక్నాలజీతో నేతల పనితీరుపై సమీక్షలు



అమరావతి (ప్రశ్న న్యూస్) టీడీపీ అధినేత చంద్రబాబు ఎన్నికల వ్యూహాలు మొదలు పెట్టారు. నియోజకవర్గాలపై ఫోకస్ పెట్టి ఇంఛార్జ్‌ల పనితీరుపై సమీక్ష చేస్తున్నారు. అవసరమైన చోట్ల చంద్రబాబు ఇంఛార్జ్‌లను మార్చేస్తున్నారు పెండింగ్ ఉన్నచోట కొత్తవారిని నియమిస్తున్నారు. ఈ క్రమంలో చంద్రబాబు వైఎస్సార్‌సీపీ

6లో ▶

## 55 రోజులు ఓపికపడితే వచ్చేది
# కాంగ్రెస్ ప్రభుత్వం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మాజీ ఎంపీ, కాంగ్రెస్ నేత పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం వైరాలో పర్యటించిన ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్‌లో గ్రూపుల వారీగా తన్నుకుంటారంటూ అసత్య ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భట్టి విక్రమార్క, రేణుక చౌదరిలతో కలిసి పనిచేస్తామని పొంగులేటి స్పష్టం చేశారు. జిల్లాలో పదికి పది సీట్లు గెలుచుకుంటామని శ్రీనివాస్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొస్తామని.. మోసపూరితమైన ముఖ్యమంత్రిని

6లో ▶

## వైఎస్ వివేకా హత్య కేసులో
# కీలక పరిణామం

- సాక్షిగా షర్మిల ఇచ్చిన వాంగ్మూలంలో కీలక విషయాలు
- కోల్డ్ వార్ ఉండేది, వివేకా హత్యకు రాజకీయపరమైన కారణాలు
- హత్యకు బలమైన కారణం ఉందంటూ వాంగ్మూలం

6లో ▶



# మరో అల్పపీడనం.. వర్షాల జాతరే

- బంగాళఖాతంలో మరో అల్పపీడనం
- తెలంగాణలో అల్పపీడనం ప్రభావం
- రాష్ట్రంలో మరిన్ని రోజులు ఇదే పరిస్థితి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విస్తరమైన వర్షాలు కురుస్తున్నాయి. కాగా మరో మూడు రోజుల పాటు ఇదే పరిస్థితి కంటిన్యూ

6లో ▶

# మణిపూర్‌లో మరో ఘటన



- వ్యక్తి తలనరికి వేలాడదీసిన దుండగులు
- జులై 2 వ తేదీన జరిగిన ఘటన వెలుగులోకి

ఇంఫాల్ (ప్రశ్న న్యూస్) రెండున్నర నెలలుగా హింసాత్మక ఘటనలు, ఉద్రిక్తతలు చోటు చేసుకుంటున్న మణిపూర్‌కు సంబంధించి ఒక్కొక్క దారుణమైన ఘటనలు బయటికి వస్తున్నాయి.

6లో ▶

# ఇదేం బతుకు.. నీవేం ఎమ్మెల్యేవి

- రూ.54 కోట్లే.. తనఖా పెట్టి 908 కోట్లకు టోకరా
- ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి ఐపీ
- దేశ చరిత్రలో తొలిసారి
- తెలంగాణ బ్యాంకులను గుల్ల చేసిన పుట్టపర్తి ఎమ్మెల్యే
- సకుటుంబ సమేతంగా వందల కోట్ల అప్పులు
- వడ్డీతో కలిపి 908 కోట్లకు చేరిన రుణాలు
- తిరిగి చెల్లించకుండా బ్యాంకులకు ముప్పుతిప్పలు
- ఆస్తుల వేలానికి బ్యాంకుల నోటీసు




(అనంచిన్ని వెంకటేశ్వరరావు,
పరిశోధన పాత్రికేయులు, 9440000009)

విజయ్ మాల్యా, నీరవ్ మోదీ, మెహుల్ చోక్సీ, ఇది దొంగల బ్యాచ్. బ్యాంకులకు కుచ్చుటోపీ పెట్టి విదేశాలకు చెక్కేసిన బడా వ్యాపార వేత్తలు వీళ్లు ఇప్పుడు 'తెలుగు నీరవ్ మోదీ' ఒకడు బయటపడ్డాడు. బ్యాంకులను ఆయన రూ.908 కోట్లకు ముంచేశారు. ఆయనే పుట్టపర్తి వైసీపీ ఎమ్మెల్యే దుద్దికుంట శ్రీధర్‌రెడ్డి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి సన్నిహితుడు దుద్దికుంట శ్రీధర్ రెడ్డి 2014లో హిందూపురం లోక్‌సభ స్థానానికి వైసీపీ తరఫున పోటీచేసి ఓడిపోయారు. 2019లో పుట్టపర్తి నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆయన ఏపీ, తెలంగాణ, కర్ణాటకతోపాటు ఆఫ్రికాలోని ఉగాండాలోనూ కాంట్రాక్టులు, వ్యాపారాలు చేస్తున్నారు. బ్యాంకులకు ఆయన 'మోస్ట్‌వాంటెడ్.' ఆయన దర్శనం కోసం బ్యాంకర్లు కళ్లుకాయలు కాసేలా ఎదురుచూస్తుంటారు. కానీ ఆయన చిక్కరు దొరకరు వివిధ బ్యాంకులకు రూ.908.20కోట్ల రుణం ఎగవేశారు. రాజకీయ నేపథ్యం, సీఎంతో సాన్నిహిత్యం ఉండటంతో శ్రీధర్ రెడ్డిని టచ్ చేసేందుకు బ్యాంకర్లు బెదిరిపోతున్నారు. ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి 2014కు ముందే తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయారు. అయినప్పటికీ బ్యాంకులు ఏం చూసి అన్ని వందలకోట్లు అప్పుగా ఇచ్చాయి? ఆ డబ్బులను ఆయన ఎక్కడ పెట్టుబడులు పెట్టారు? బ్యాంకులకు తిరిగి చెల్లించకుండా ఎందుకు మొఖం చాటేస్తున్నారు? ఈ ప్రశ్నలకు సమాధానాల్లేవ్.

## ఇదీ బతుకు

శ్రీధర్ రెడ్డిది ఉమ్మడి అనంతపురం జిల్లా నల్లమాడ మండలం నల్లసింగయ్యగారి పల్లి స్వగ్రామం. ఆయన తల్లి స్వగ్రామం కడప జిల్లా పులివెందులలోని బలపనూరు! వైఎస్ రాజశేఖరరెడ్డిది కూడా ఇదే ఊరు. శ్రీధర్ రెడ్డి తొలుత కస్టమ్స్ విభాగంలో ఇన్‌స్పెక్టర్‌గా ఉన్నారు. ఉద్యోగం వదిలేసి కాంట్రాక్టులు, వ్యాపారాలు మొదలుపెట్టారు. భారీస్థాయి బ్యాంకు రుణాలు తీసుకొని వివిధ రాష్ట్రాల్లో కాంట్రాక్టులు చేపట్టారు. వైసీపీలో చేరి కీలకనేతగా మారారు. 2014లో హిందూపురం ఎంపీగా పోటీచేసి ఓడిపోయారు. 2019లో పుట్టపర్తి నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఉమ్మడి అనంతపురం జిల్లా రాయదుర్గం ప్రాంతంలో సోలార్ ప్రాజెక్టు నెలకొల్పారు. ఆయనకు ఎస్‌ఆర్ ఇంజనీరింగ్ అండ్ ప్రాజెక్ట్స్ పేరిట కంపెనీ ఉంది. ప్రస్తుతం ఇది సాయిసుధీర్ ఇన్‌ఫ్రాగా మారినట్లు తెలిసింది. తెలంగాణలోని బ్యాంకుల నుంచి శ్రీధర్‌రెడ్డి భారీగా అప్పులు తీసుకున్నారని వడ్డీతో కలిపి ఆ మొత్తం 908కోట్లకు చేరిందని బ్యాంకింగ్ వర్గాలు చెబుతున్నాయి. రుణాల కోసం తనఖా పెట్టిన ఆస్తులను వేలం వేస్తామని నోటీసు ఇచ్చినా స్పందించలేదని తెలిసింది. ఇదే విషయాన్ని రిజర్వ్ బ్యాంకుకు నివేదించినట్లు తెలిసింది. తనఖా పెట్టిన ఆస్తులను తక్షణమే వేలం వేయాలని ఆర్‌బీఐ ఆదేశించినట్లు తెలిసింది. ఈ ప్రక్రియను పర్యవేక్షించే బాధ్యతను కెనరా బ్యాంకుకు అప్పగించారు.

## వచ్చేనెల 18న ఆస్తులు ఈ-వేలం

ఎమ్మెల్యే తనఖా పెట్టిన ఆస్తులపై అధ్యయనం పూర్తిచేసి వాటి భౌతిక స్థితిని గుర్తించాక వేలం ప్రక్రియను ప్రారంభించారు. ఆస్తులు వేలం వేయాలని గత నెల 30న నిర్ణయం తీసుకున్నారు. దీనిపై ఈ నెల 2న అధికారిక ప్రకటన చేశారు. ఆ తర్వాత కూడా ఎమ్మెల్యే స్పందించడం లేదని బ్యాంకింగ్ వర్గాలు తెలిపాయి. తనఖా పెట్టిన ఆస్తుల్లో ఎక్కువగా రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లోని భూములు ఉన్నాయి. కర్ణాటకతో పాటు అనంతపురం జిల్లాలో ఇంజనీరింగ్ కంపెనీ పేరిట ఉన్న ఆస్తులను ఆగస్టు 18న ఇ-వేలం వేస్తామని కెనరా బ్యాంకు ఇచ్చిన నోటీసులో పేర్కొంది. అయితే ఈ ఆస్తుల విలువ రూ.54.73 కోట్లు మాత్రమే. కాగా, రుణాల ఎగవేతకు సిద్ధపడ్డ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి ఐపీ పెట్టేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలిస్తోంది.

## నోటీసులు నిజమే

మెసర్స్ సాయిసుధీర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ కంపెనీ కెనరా బ్యాంకు నుంచి రుణాలు తీసుకుంది. వాటిని సకాలంలో చెల్లించలేదు. అయితే ఆ కంపెనీకి శాసన సభ్యుడు శ్రీధర్ రెడ్డి హామీదారుగా ఉన్నారు.

ఈ నేపథ్యంలో ఆ కంపెనీతో పాటు హామీదారైన శ్రీధర్ రెడ్డి ఆస్తులను ఆగస్టు 18వ తేదీన వేలం వేస్తున్నట్టు ఆ బ్యాంకు ప్రకటించింది.

### కిషన్‌రెడ్డినైనా ప్రశాంతంగా

# పని చేసుకోనివ్వండి

- బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు
- సొంత పార్టీ నేతలపైనే విమర్శలు
- తనపై హైకమాండ్‌కు ఫిర్యాదులు చేశారని భావోద్వేగం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీకి వెళ్లి కంప్లైట్స్ ఇవ్వటం మానుకోవాలని.. కనీసం కిషన్ రెడ్డినైనా ప్రశాంతంగా పనిచేసుకోనివ్వాలంటూ బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు బండి సంజయ్ భావోద్వేగ కామెంట్లు చేశారు. కార్యకర్తల జీవితాలతో ఆడుకోవద్దని పార్టీ నేతలను బండి సంజయ్ కోరారు. తన మీద కొంత మంది ఢిల్లీ నాయకత్వానికి కంప్లైట్స్ చేశారని పలువురు సొంత పార్టీ నేతలపై పరోక్ష విమర్శలు చేశారు. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర అధ్యక్షుడిగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టగా ఈ కార్యక్రమానికి బండి సంజయ్ హాజరై ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా తన కర్తవ్యం నెరవేర్చానన్న సంతృప్తి తనకు ఉందంటూ ఎమోషనల్ అయ్యారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికయ్యాక రెండు సార్లు జైలుకు వెళ్లినట్లు గుర్తుచేసుకున్నారు. బండి సంజయ్ ముఖ్యం కాదని పార్టీ మాత్రమే ముఖ్యమన్నారు. పార్టీ సిద్ధాంతం కోసం పని చేయాలని శ్రేణులకు బండి సంజయ్ సూచించారు. ఇదిలా ఉంటే అధ్యక్షుడి మార్పు జరిగిన తర్వాత బండి సంజయ్ ఇలాంటి వ్యాఖ్యలు చేయటం అది కూడా కిషన్ రెడ్డి బాధ్యతలు తీసుకుంటున్న సందర్భంలో చేయటం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. బండి సంజయ్ భావోద్వేగం వెనుక పెద్ద కారణమే ఉంటుందని శ్రేణుల్లో తెగ చర్చ జరుగుతోంది. గత కొంత కాలంగా ఈటల రాజేందర్‌కు, బండి సంజయ్‌కు పడట్లేదన్న వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈ క్రమంలో బండి సంజయ్ ఈ వ్యాఖ్యలు చేశారన్న వాదన కూడా వినిపిస్తోంది. కాగా నేతలు వార్తల్లో ఉండటం కాదు.. ప్రజల్లో ఉండాలని హితవు పలకటం గమనార్హం. వార్తల్లో ఉండేవాళ్లు ఎప్పటికీ జనాల్లో ఉండలేరంటూ ఈటల రాజేందర్ మీద పరోక్షంగా విమర్శలు గుప్పించారంటూ గుసగుసలు వినిపిస్తున్నాయి.

**100 రోజుల పాటు ఉద్యమిస్తాం** గత ఎన్నికల సమయంలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలపై 100 రోజుల పాటు ఉద్యమిస్తామని బండి సంజయ్ పేర్కొన్నారు. ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ కేసీఆర్ మళ్లీ కొత్త డ్రామాలు మొదలుపెట్టారని విమర్శించారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని కాంగ్రెస్ నాయకులతో ప్రచారం చేయిస్తున్నారని ఆరోపించారు. గతంలో కేసీఆర్‌ను కలిసిన జాతీయ నేతలంతా ఇప్పుడు కాంగ్రెస్ కూటమిలో ఉన్నారని దీని వల్ల కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటేనని స్పష్టమవుతోందన్నారు బండి సంజయ్.

**కేసీఆర్ కొత్త నాటకాలు** ఇదిలా ఉంటే రాష్ట్రంలో అన్ని కులవృత్తులను సీఎం కేసీఆర్ నాశనం చేశారని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలు బీజేపీకే ఓట్లు వేస్తారని తెలిసి రూ.లక్ష ఆర్థిక సాయం ప్రకటన ఇచ్చారని ఆరోపించారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో కేసీఆర్ కొత్త నాటకాలు మొదలుపెట్టారని మండిపడ్డారు. ఈ క్రమంలోనే పీఆర్సీ కమిషన్ వేస్తున్నట్లు లీకులు ఇస్తున్నారని ఒకవేళ పీఆర్సీ వేసినా ప్రభుత్వం అమలు చేయదని విమర్శించారు.

# కమ్మ సమాజాన్ని జగన్ టార్గెట్ చేశాడు

- కనిగిరి నియోజకవర్గంలో లోకేశ్ యువగళం పాదయాత్ర
- ఎర్రఓబునపల్లిలో కమ్మ సామాజిక వర్గీయులతో లోకేశ్ భేటీ
- పేదరికానికి కులం, మతం, ప్రాంతం ఉండవన్న లోకేశ్
- చంద్రబాబు ఏనాడూ ఓ కులాన్ని దూషించలేదని వెల్లడి
- జగన్ హిట్లర్ లా కమ్మవారిపై కక్షగట్టాడని వ్యాఖ్యలు




ప్రకాశం (ప్రశ్న న్యూస్) టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర 161వ రోజు మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గంలో జనసంద్రాన్ని తలపించింది. కనిగిరి నియోజకవర్గం నుంచి పెద్దారికట్ల శివార్లలో మార్కాపురంలోకి ప్రవేశించిన పాదయాత్రకు కనీవినీ ఎరుగనిరీతిలో ఘనస్వాగతం లభించింది. మార్కాపురం ఇన్ చార్జి కందుల నారాయణరెడ్డి నేతృత్వంలో పూర్ణకుంభంతో స్వాగతించారు. అంతకుముందు, కనిగిరి నియోజకవర్గంలో పాదయాత్రకు బయలుదేరే ముందు ఎర్రఓబునపల్లి క్యాంప్ సైట్ లో కమ్మ సామాజిక వర్గీయులతో సమావేశమై వారి సాధకబాధకాలు తెలుసుకున్నారు.

## జగన్ కమ్మవారిపై కక్షగట్టాడు

హిట్లర్ యూదులను టార్గెట్ చేసినట్లుగా జగన్ కమ్మ సామాజికవర్గంపై కక్షగట్టాడు. కమ్మవారిని ఒక సామాజికవర్గానికి బూచిగా చూపించి రాజకీయం చేస్తున్నాడు. ఎన్టీఆర్, చంద్రబాబు ఏనాడూ ఒక కులాన్ని దూషించలేదు. పేదరికానికి కులం, మతం, ప్రాంతం ఉండదు. కులం, మతం, ప్రాంతాలకు అతీతంగా అందరినీ అభివృద్ధి చెయ్యడం టీడీపీ లక్ష్యం. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే దామాషా ప్రకారం నిధులు కేటాయించి, కమ్మ సామాజికవర్గంలో ఉన్న పేదలను ఆదుకుంటాం. 160 రోజులుగా అన్ని సామాజికవర్గాల ప్రజలను కలిశాను. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వైశ్య, బలిజ, బ్రాహ్మణ, రెడ్డి ఇలా అన్ని సామాజికవర్గాలతో సమావేశాలు నిర్వహించి వారి కష్టాలు తెలుసుకున్నాను. అందులో భాగంగానే కమ్మ సామాజికవర్గం ప్రతినిధులతో కనిగిరిలో సమావేశం ఏర్పాటు చేశాం. జగన్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చాడు. అలాంటి చిల్లర రాజకీయం మేం ఎప్పుడూ చెయ్యలేదు.

## కమ్మ వారిపై కావాలనే తప్పుడు ప్రచారం

కేవలం అణచివేత కుట్రతోనే కమ్మ సామాజికవర్గంపై జగన్ విషం చిమ్ముతున్నాడు. టీడీపీ హయాంలో 37 మందిలో 35 మంది కమ్మ సామాజికవర్గం వారికి ప్రమోషన్లు ఇచ్చారని జగన్ గల్లీ నుండి ఢిల్లీ వరకూ అసత్య ప్రచారం చేశాడు. గవర్నర్ కి, రాష్ట్రపతికి అబద్ధాలు చెప్పిన వ్యక్తి జగన్. టీడీపీ హయాంలో ప్రమోషన్లు పొందిన 37 మంది డీఎస్పీల్లో కేవలం ఐదుగురు మాత్రమే కమ్మ సామాజికవర్గం వారు. మిగిలిన వాళ్లలో ఎక్కువ ఎస్సీ, బీసీ సామాజికవర్గాలకు చెందిన వారే ఉన్నారు. చంద్రబాబు రాముడు, రాజనీతి పాటిస్తారు. అందుకే అనేక అసత్య ఆరోపణలు చేసినా కక్ష సాధింపు చర్యలు తీసుకోలేదు. నేను మాత్రం అలా కాదు ఎవరినీ వదిలిపెట్టను. అసత్య ఆరోపణలు చేసిన అందరి పైనా చర్యలు తీసుకుంటాం. న్యాయపరంగా పోరాడతాను.

## ఆయనది ఫ్యాక్షన్ మెంటాలిటీ

జగన్ ది ఫ్యాక్షన్ మెంటాలిటీ. జైలుకి వెళ్ళిన జగన్ కి సమాజంలో ఉన్న అందరినీ జైలుకి పంపాలి అనేది ఓ కోరిక. అందుకే అందరిపై అక్రమ కేసులు పెడుతున్నాడు. ఒక్క జేసీ ప్రభాకర్ రెడ్డిపై 65 కేసులు పెట్టారు. సన్న బియ్యం సన్నాసి నా తల్లిని అవమానిస్తే జగన్ రాక్షస ఆనందం పొందాడు. కనీసం అతన్ని తప్పు అని అడ్డుకోలేదు. సొంత తల్లిని, చెల్లిని గౌరవించని వాడు జగన్. తల్లిని, చెల్లిని గెంటేసిన వ్యక్తి ప్రజలకు న్యాయం చేస్తాడా?

## అమరావతిపై నాలుక మడతేశాడు

రాజధాని గురించి నాడు అసెంబ్లీలో జరిగిన చర్చలో జగన్ అన్ని ప్రాంతాలకు మధ్యలో ఉండాలి, 30 వేల ఎకరాలు ఉండాలి అని మాట్లాడాడు. అమరావతికి మద్దతు ఇచ్చిన జగన్, అధికారంలోకి వచ్చిన వెంటనే మాట తప్పి, మడమ తిప్పాడు. మూడు రాజధానులు అంటూ విశాఖని క్రైం క్యాపిటల్ గా మార్చేశాడు. వైసీపీ ఎంపీ కుటుంబాన్ని కిడ్నాప్ చేశారు. కర్నూలులో ఒక్క ఇటుక పెట్టలేదు. అమరావతికి భూములు ఇచ్చిన వారిలో ఎక్కువ ఎస్సీలు ఉన్నారు. 4 ఎస్సీ నియోజకవర్గాల పరిధిలో అమరావతి విస్తరించి ఉంది. అమరావతిలో ఇన్ సైడర్ ట్రేడింగ్, పింక్ డైమండ్, 6 లక్షల కోట్ల అవినీతి అన్నారు. ఒక్క ఆరోపణ జగన్ నిరూపించలేకపోయాడు. 16 నెలలు చిప్పకూడు తిన్న జగన్ కి చంద్రబాబుని, నన్ను ఒక్క రోజైనా జైలులో పెట్టాలనే ఆశ ఉంది.

# నాందెడ్ నుంచి కేసీఆర్ ఎంపీగా పోటీ.?

### - మహారాష్ట్రపై ప్రత్యేక దృష్టి అందుకేనా.?

- కేసీఆర్ నాందేడ్ నుంచి పోటీ చేయాలనుకుంటున్నారా.?
- మహారాష్ట్రలో పార్టీ విస్తరణ కోసం మాస్టర్ ప్లాన్ వేశారా.?
- సర్వేలు, చేరికలతో ఇప్పటికే గ్రౌండ్ వర్క్ ప్రారంభమయిందా.?


పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లే వ్యూహంలో భాగంగానే కేసీఆర్ పోటీ గతంలోనూ ఇదే వ్యూహం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** టీఆర్ఎస్‌ను భారత రాష్ట్రసమితిగా కేసీఆర్ మార్చారు కానీ ఇతర రాష్ట్రాల్లో ఎక్కడా బీఆర్ఎస్ ను విస్తరించేందుకు ఆసక్తి చూపించడం లేదు. మొదట్లో ఇతర రాష్ట్రాలకు చెందిన నేతల్ని ప్రగతి భవన్ కు పిలిపించి చర్చించేవాళ్లు. ఏపీ, ఒడిషాలకు స్టేట్ ఇంచార్జులను నియమించారు. కానీ తర్వాత సైలెంట్ అయిపోయారు. ఒక్క మహారాష్ట్రలో మాత్రం అదీ కూడా ఓ ప్రాంతంలో మాత్రమే ప్రత్యేక దృష్టి పెట్టి పార్టీని విస్తరిస్తున్నారు. దీని వెనుక అసలు కారణం ఏమిటన్నది ఎవరికీ తెలియదు. కానీ కేసీఆర్ మహారాష్ట్ర నుంచి లోక్ సభకు పోటీ చేసే ఆలోచనలో ఉన్నారన్న ప్రచారం మాత్రం గుప్పుమంటోంది.

## నాందేడ్ నుంచి ఎంపీగా బరిలోకి దిగుతారా.?

వచ్చే లోక్ సభ ఎన్నికల్లో మహారాష్ట్ర నుంచి కేసీఆర్ పోటీ చేయాలని యోచిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. వచ్చే ఏడాది జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ తో పాటు తెలంగాణ సరిహద్దు ఉన్న మహారాష్ట్రలోని ఏదైనా నియోజకవర్గం నుంచి బరిలోకి దిగాలని ఆయన భావిస్తున్నారని తెలుస్తోంది. నాందేడ్ అయితే కరెక్ట్ గా ఉంటుందని చెబుతున్నారు. ఈ దిశగా సర్వేలు కూడా చేయించినట్లుగా చెబుతున్నారు. అక్కడ నుంచి ఇప్పటికే చేరికలు జోరుగా సాగాయి. పార్టీని సైతం ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సులువవుతోందని బీఆర్ఎస్ నేతలు లెక్కలు వేసుకుంటున్నారు.

## మహారాష్ట్రలో బీఆర్ఎస్ వేవ్ ఉందంటున్న నేతలు

ఇక 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కేరళలోని వయనాడ్ నుంచి ఎంపీగా గెలిచారు. గతంలో ఇందిరాగాంధీ తన సొంత నియోజకవర్గమైన రాయ్‌బరేలీని వదులుకుని మెదక్ నుంచి ఎంపీగా విజయం సాధించారు. గతంలో చాలామంది నేతలు తమ సొంత రాష్ట్రం నుంచి కాకుండా వేరే రాష్ట్రాల నుంచి లోక్ సభకు ఎన్నికయ్యారు. తమ పార్టీని వేరే రాష్ట్రాల్లో కూడా బలోపేతం చేయడం, శ్రేణుల్లో ఉత్సాహం నింపేందుకు ఇలా నేతలు వేరే రాష్ట్రాల నుంచి పోటీ చేశారు. ఇప్పుడు కేసీఆర్ కూడా అదే వ్యూహాన్ని అమలు చేయాలని చూస్తున్నారని తెలుస్తోంది. అందుకేమహారాష్ట్ర నుంచి ఎంపీగా బరిలోకి దిగాలని సమాలోచనలు జరుపుతున్నట్లు ప్రచారం సాగుతోంది.

తెలంగాణ ఉద్యమం సమయంలో కేసీఆర్ కరీంనగర్, మెదక్, మహబూబ్‌నగర్ స్థానాల నుంచి ఎంపీగా పోటీ చేసి లోక్ సభకు వెళ్లారు. పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు ఉద్యమాన్ని సైతం ప్రజల్లోకి తీసుకెళ్లగలిగారు. ఇప్పుడు మహారాష్ట్ర నుంచి కేసీఆర్ పోటీ చేయడం వల్ల అక్కడ పార్టీకి మైలేజ్ పెరగడంతో పాటు బీఆర్ఎస్ గురించి ప్రజల్లో చర్చ జరుగుతుందనేది ఆపార్టీ నేతలు విశ్వసిస్తున్నారు. ఇక అక్కడి నుంచి పోటీ చేయడంపై ఇప్పటికే జాతీయ స్థాయిలో పేరున్న పలు సంస్థలతో క్షేత్రస్థాయిలో సర్వే చేయించుకున్నారట. మహారాష్ట్ర నుంచి ఎంపీగా గెలిచి, రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే జాతీయ రాజకీయాల్లో కేసీఆర్ క్రియాశీలకం కానున్నారు. అప్పుడు తెలంగాణ సీఎంగా కేటీఆర్‌కు బాధ్యతలు అప్పగించే అవకాశముంది. అటు లోక్‌సభ ఎన్నికల్లో ఇతర రాష్ట్రాల్లో అభ్యర్థులను పోటీలోకి దింపేందుకు బలమైన వ్యక్తులతో పాటు పలువురు సినీ, క్రీడా ప్రముఖులతో కేసీఆర్ చర్చలు జరుపుతున్నారు.

# సంపాదకీయం

## మణిపూర్ లో ఏం జరుగుతోంది...

మనదేశంలోని ఈశాన్య రాష్ట్రాల్లో ఒకటైన మణిపూర్ హింసతో అట్టుడికిపోతోంది. చాలామంది మణిపూర్ పౌరులు తమ ప్రాణాలు కాపాడు కోవడానికి పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోతున్నారు. షరా మామూలుగానే కాంగ్రెస్ , ఇతర ప్రతిపక్ష పార్టీలు మణిపూర్ లో అధికారంలోవున్న బిజెపిని తీవ్రంగా విమర్శిస్తున్నాయి. బిజెపి ఈ విమర్శలను గట్టిగా ఖండిస్తోంది.ఈ రాజకీయ విమర్శలు , ప్రతి విమర్శలు పక్కనపెట్టి నిష్పక్షపాతంగా మణిపూర్ సమస్యను లోతుగా అధ్యయనం చేస్తే మనకు ఎన్నో భయంకరమైన కుట్రలు తెలుస్తాయి.మణిపూర్ కు ఆ పేరు రావడానికి కారణం అక్కడ అతి విలువైన మణులు విరివిగా దొరికేవట. పురి అంటే పట్టణం. మణులపురం మణిపూర్ గా మారింది. అర్జునుడి భార్యల్లో ఒకరైన చిత్రాంగద పుట్టింది మణిపూర్ లోనే. వారి కొడుకైన బబ్రువాహనుడు , మణిపూర్ ను చాలా కాలం పరిపాలన చేసాడు. వైష్ణవ పరంపర కు చెందిన హిందువులు అక్కడ జీవించేవారు. 1894 లో ఇంగ్లాండు కు చెందిన విలియం పెట్టిగ్రు అనే ఒక క్రైస్తవ మిషనరీ మణిపూర్ వచ్చాడు. అంతవరకూ అక్కడ అమెరికన్ బ్యాప్టిస్ట్ ఫారిన్ మిషన్ సొసైటీ మతమార్పిడులు చేస్తుండేది. అపుడు ఈ పెట్టిగ్రు బ్యాప్టిస్ట్ గా మారి తన ఇవాంజలీజం ను వేగవంతం చేసాడు.మణిపూర్ ప్రధానంగా రెండు ప్రాంతాలు. లోయ ప్రాంతం , కొండప్రాంతం. లోయ ప్రాంతంలో హిందువులు వుంటారు. కొండ ప్రాంతంలో ఆదివాసీలు వుంటారు. వీళ్ళలో కుకీలు ముఖ్యమైన వారు. ఈ రెండు ప్రాంతాల్లో ని వాళ్లకు గొడవలు లేవు. సామరస్యంగా వుండేవారు. ఇద్దరి మధ్య పెళ్లిళ్లు కూడా జరిగాయి. పెట్టిగ్రు మొదట కొండ ప్రాంతమైన యూక్రుల్ వెళ్ళాడు. అక్కడ ఒక బడిని , ఆసుపత్రిని ప్రారంభించాడు. పెట్టిగ్రు బైబిల్ ను స్థానిక మాండలికం అయిన తంగకుల్ లోకి అనువాదం చేసాడు. సేవ , విద్య పేరుతో ఆదివాసులను ఆకట్టుకొన్నాడు. తరువాతి రోజుల్లో అక్కడికి వాటికిన్ రాబర్ట్ , యు. ఎం .ఫాక్స్ , డా.జి.జి. క్రోజియర్ అనే క్రైస్తవ మత ప్రచారకులు వచ్చారు.

1914 లో మొదలయిన మొదటి ప్రపంచ యుద్ధం ఈ మొత్తం పరిస్థితి ని మార్చేసింది. ఇంగ్లాండ్ తరపున యుద్ధం చేయడానికి మణిపూర్ లోని కుకీలను ఇక్కడి బ్రిటిష్ ప్రభుత్వం రిక్రూట్ చేసుకోవడానికి ప్రయత్నం చేస్తే కుకీలు తిరగబడ్డారు. బ్రిటిష్ ప్రభుత్వం పై కుకీలు గెరిల్లా పోరాటం చేశారు. కుకీల పోరాటం చూసి ఆంగ్లేయులు బిత్తరపోయారు. రెండు సంవత్సరాలు కుకీలు భీకరంగా పోరాడి చివరకు ఓడిపోయారు. అక్కడి నుండి ఈశాన్యప్రాంతంలో బ్రిటిష్ ప్రాబల్యం పెరిగింది.

నెహ్రూ -ఇర్విన్ పాలసీ మణిపూర్ చరిత్రలో ఒక మైలురాయి అని చెప్పవచ్చు. ఆదివాసిలను ప్రధాన స్రవంతి లోకితీసుకురావడం , వారి జీవన స్థితి గతులను అధ్యయనం చేయడం అనే అందమైన మాటలు చెప్పారు. మిగిలిన దేశంలో అభివృద్ధి పథంలో అడుగులు వేస్తుంటే , ఈశాన్యం మాత్రం వెనకబడిపోయింది. మణిపూర్ మూడు ప్రధాన గిరిజన తెగలున్నాయి. మేయ్తి, కూకీ, నాగా తెగలు. అయితే, ప్రభుత్వఉద్యోగాల్లో కుకీలదే సింహభాగం. ఇప్పుడక్కడ జరుగుతున్న ఘర్షణలు మేయ్తి , కూకీల మధ్య జరగుతున్నదే. ఈ అల్లర్లలో ఈ కుకీలకు ఆయుధాలు కొనుగోలు చేసేందుకు విదేశీ నిధులు వస్తున్నాయని నిఘా వర్గాల సమాచారం. మణిపూర్ లో కూకేతరులను గుర్తించి మరీ తరిమిగొడుతున్నారు. ఇపుడు ఈ కుకీలు తమకు ప్రత్యేక రాష్ట్రం కావాలని డిమాండు చేస్తున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 20 న మణిపూర్ హైకోర్టు మేయ్తి అనే ఆదివాసీలను కూడా కుకీల లాగా ఎస్టీలలోకి కలపాలని రాష్ట్రప్రభుత్వాన్ని కోరింది. వారికి ఎస్టీ హోదా లభిస్తే మీటేల్, ఇతర ఆదివాసులు భూభాగాలను కొంటారని కుకీలు ప్రత్యక్ష దాడులకు దిగుతున్నారు. మణిపూర్లో ఇద్దరు గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించి,

అనంతరం వారిపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన ఘటన దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. తాజాగా, ఈ ఘటనను సర్వోన్నత న్యాయస్థానం సుమోటాగా స్వీకరించింది. ఇది తమను తీవ్రంగా కలిచివేసిందని, ఇటువంటి చర్యలు ఆమోదయోగ్యం కాదని వ్యాఖ్యానించింది. ప్రభుత్వం చర్యలు తీసుకోకుంటే.. తామే తీసుకుంటామని హెచ్చరించింది. భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎలాంటి చర్యలు తీసుకున్నారో వివరంగా జులై 28లోగా నివేదిక అందజేయాలని కేంద్రం, మణిపూర్ ప్రభుత్వాలను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ ధర్మాసనం ఆదేశించింది.

# పూలను వండుదాం..





క్యాలీ ఫ్లవర్ పువ్వులు వెన్నముద్దల్లా ఉంటాయి. సరిగ్గా వండితే గొంతులోకి రుచిగా జారుతాయి. తెలుగువారి వంట గదుల్లోకి లేటుగా వచ్చినా లేటెస్ట్ రెసిపీతో ఎప్పటికప్పుడు తన రుచిని చాటుకుంటూనే ఉంది ఈ పువ్వు. ఫైబర్ ఎక్కువగా ఉండే క్యాలీ ఫ్?వర్ ఆరోగ్య ప్రియుల పట్టికలో మొదటి వరుసలో ఉండాలి. ఈ ఫ్లవర్ ఫ్లేవర్స్‌ని ఎంజాయ్ చేయండి.



**పాప్‌కార్న్ క్యాలీఫ్లవర్ :** కావలసినవి: పంచదార– 4 టీ స్పూన్లుబీ ఉప్పు – టీ స్పూనుబీ కారం – టీ స్పూనుబీ పసుపు – టీ స్పూనుబీ ఉల్లి పొడి – అర టీ స్పూనుబీ వెల్లుల్లి పొడి – అర టీ స్పూనుబీ క్యాలీఫ్లవర్ – చిన్న పువ్వుబీ కుకింగ్ స్ప్రే – తగినంతబీ (ఇందులో పదార్థాలు సూపర్ మార్కెట్లలో కాని బేకరీలలో కాని





దొరుకుతాయి).

**తయారీ:**ముందుగా అవెన్‌ను 400 డిగ్రీల ఫారెన్‌హీట్ దగ్గర వేడి చేసుకోవాలి బేకింగ్ షీట్ మీద అల్యూమినియం ఫాయిల్ వేయాలి ఒక పాత్రలో పంచదార, ఉప్పు, కారం, పసుపు, ఉల్లి పొడి, వెల్లుల్లి పొడి వేసి బాగా కలపాలి క్యాలీఫ్లవర్‌ను చిన్న చిన్న ముక్కలుగా తరిగి వేడి నీళ్లలో శుభ్రంగా కడిగి తడిపోయే వరకు నీడలో ఆరబెట్టాలి బేకింగ్ షీట్ మీద క్యాలీ ఫ్లవర్ తరుగు పల్చగా పరవాలి కుకింగ్ స్ప్రేను అన్నిటి మీద తేలికగా స్ప్రే చేయాలి కలిపి ఉంచుకున్న మసాలాను వీటి మీద చల్లాలి సుమారు 30 నిమిషాలు అవెన్‌లో ఉంచి తీసి వేడివేడిగా అందించాలి.



**ఆలూ గోబీ :** కావలసినవి: నూనె – టేబుల్ స్పూనుబీ జీలకర్ర – టీ స్పూనుబీ వెల్లుల్లి రేకలు – 4బీ అల్లం తురుము – టీ స్పూనుబీ బంగాళ దుంపలు –2 (ఉడికించి తొక్క తీసి, పెద్ద పెద్దబీ ముక్కలుగా కట్ చేయాలి)బీ పసుపు – అర టీ స్పూనుబీ మిరప కారం – అర టీ స్పూనుబీ జీలకర్ర పొడి – టీ స్పూనుబీ కరివేపాకు – 2 రెమ్మలుబీ ఉప్పు – తగినంతబీ క్యాలీఫ్లవర్ – చిన్నది (1)బీ కొత్తిమీర తరుగు – టీ స్పూను.

**తయారీ:** బాణలిలో నూనె వేడయ్యాక జీలకర్ర, వెల్లుల్లి రెబ్బలు, అల్లం తురుము వేసి వేయించాలి బంగాళ దుంప ముక్కలు వేసి బాగా కలపాలి పసుపు, కారం, జీలకర్ర, గరం మసాలా, ఉప్పు, కరివేపాకు, ఆరేడు నిమిషాలు మధ్యమధ్యలో కలుపుతుండాలి

క్యాలీ ఫ్లవర్, కొత్తిమీర తరుగు జత చేసి బాగా కలపాలి మూత పెట్టి పది నిమిషాలు ఉడికించి దింపేయాలి.

**క్యాలీఫ్లవర్ ఆవకాయ** కావలసినవి: క్యాలీఫ్లవర్ తరుగు – మూడు కప్పులుబీ ఆవాలు – ఒకటిన్నర టీ స్పూన్లుబీ మెంతులు – అర టేబుల్ స్పూనుబీ నిమ్మరసం – 2 టేబుల్ స్పూన్లుబీ కారం – 100 గ్రా.బీ నువ్వుపప్పు నూనె – పావు కేజీబీ పసుపు – పావు టీ స్పూనుబీ ఉప్పు – తగినంతబీ వెల్లుల్లి రెబ్బలు – 10.

**తయారీ:**ముందుగా క్యాలీఫ్లవర్‌ను శుభ్రంగా కడగాలి ఉప్పు జత చేసిన నీళ్లు గోరు వెచ్చని నీళ్లలో క్యాలీఫ్లవర్ తరుగును సుమారు పది నిమిషాలు ఉంచాక, నీళ్లను వడకట్టాలి తడి పూర్తిగా పోయేవరకు క్యాలీఫ్లవర్‌ను నీడలో ఆరబెట్టాలి బాణలిలో



నూనె పోసి కాగాక, క్యాలీఫ్లవర్ తరుగు వేసి సన్న మంట మీద సుమారు ఐదు నిమిషాలు వేయించి, నూనె తీసి పక్కన ఉంచాలి (నూనెలోనే ఉంచితే ముక్కలు మెత్తబడిపోతాయి)

బాణలిలో నూనె లేకుండా మెంతులు వేయించి, చల్లారాక పొడి చేసి పక్కన ఉంచుకోవాలి ఆవాలను ఎండబెట్టి, మిక్సీలో వేసి మెత్తగా పొడి చేయాలి పెద్ద పాత్రలో క్యాలీఫ్లవర్ ముక్కలు, పక్కన ఉంచిన నూనె వేసి కలపాలి ఆవ పొడి, మెంతి పొడి, కారం, ఉప్పు, పసుపు, మెత్తగా చేసిన వెల్లుల్లి వేసి బాగా కలపాలి



నిమ్మరసం వేసి మరోమారు కలపాలి తడి లేని జాడీలో నిల్వ చేసుకోవాలి (ఫ్రిజ్‌లోఉంచితే నెల రోజుల వరకు నిల్వ ఉంటుంది విడిగా ఉంచితే 15 రోజులు మాత్రమే నిల్వ ఉంటుంది)

వేడివేడి అన్నంలో, కమ్మటి నెయ్యితో క్యాలీఫ్లవర్ ఆవకాయ అందిస్తే రుచిగా ఉంటుంది.

**ఉల్లిపాయ క్యాలీఫ్లవర్ సూప్** కావలసినవి: రౌండ్ బ్రెడ్ – 1 స్లైసుబీ వెన్న – 2 టేబుల్ స్పూన్లు (కరిగించాలి) సూప్ కోసంబీ ఉల్లి తరుగు – కప్పుబీ క్యాలీఫ్లవర్ తరుగు – కప్పుబీ వెల్లుల్లి



రెబ్బలు –2 (సన్నగా తరగాలి)బీ బటర్ లేదా ఆలివ్ ఆయిల్ – 2 టేబుల్ స్పూన్లుబీ మైదా పిండి – టేబుల్ స్పూనుబీ ఉడికించిన కూరగాయల నీళ్లు (వెజిటబుల్ స్టాక్) – 2 కప్పులుబీ పాలు– కప్పు (చిక్కటివి)బీ కుంకుమ పువ్వు – చిటికెడుబీ ఉప్పు – తగినంతబీ మిరియాల పొడి – 2 టీ స్పూన్లు.

**బ్రెడ్ బౌల్ తయారీ:** బ్రెడ్ పై భాగంలో గుండ్రంగా కట్ చేసి బౌల్ మాదిరి చేసుకోవాలి

కరిగించిన బటర్‌ను బ్రెడ్ లోపలి భాగమంతా పూతలా పూయాలి అవెన్‌ను 350 డిగ్రీల దగ్గర ప్రీహీట్ చేసి, బ్రెడ్ బౌల్స్‌ను సుమారు 20 నిమిషాలు బేక్ చేయాలి.

సూప్ తయారీ: పాన్‌లో బటర్ లేదా ఆలివ్ ఆయిల్‌ను వేడి చేసి వెల్లుల్లి రెబ్బలు వేసి కొద్ది సేపు వేయించాలిఉల్లి తరుగు, క్యాలీఫ్లవర్ తరుగు జత చేసి బంగారు రంగులోకి వచ్చేవరకు వేయించాలి మైదా పిండి వేసి బాగా కలపాలి వెజిటబుల్ స్టాక్ జత చేసి బాగా కలపాలి పాలలో కలిపిన కుంకుమ పువ్వు, ఉప్పు, మిరియాల పొడి వేసి బాగా కలిపి, మరిగాక సన్నని మంట మీద సుమారు పది నిమిషాలు ఉంచితే సూప్ బాగా చిక్కబడుతుంది సూప్‌ను బ్రెడ్ బౌల్స్‌లో వేసి వేడివేడిగా అందించాలి. (బ్రెడ్ బౌల్స్ అవసరం లేదనుకుంటే, మామూలు పాత్రలో సూప్ సర్వ్ చేసుకోవచ్చు).

**క్యాలీఫ్లవర్ పరాఠా** కావలసినవి: క్యాలీఫ్లవర్ – చిన్నది (1)బీ పచ్చి మిర్చి ముద్ద – టీ స్పూనుబీ ధనియాల పొడి – టీ స్పూనుబీ ఉప్పు –తగినంతబీ నూనె –తగినంతబీ గోధుమపిండి – 3 కప్పులు.

**తయారీ:**ముందుగా క్యాలీఫ్లవర్‌ను చిన్నచిన్న ముక్కలుగా కట్‌చేసి, గోరువెచ్చని నీటిలో పది నిమిషాలు ఉంచి తీసేయాలి తగినన్ని నీళ్లు, ఉప్పు జత చేసి మెత్తగా ఉడికించాలి

పెద్ద పాత్రలో గోధుమ పిండి, ఉడికించిన క్యాలీఫ్లవర్, పచ్చి మిర్చి ముద్ద, ధనియాల పొడి, ఉప్పు వేసి చపాతీలా కలపాలి (అవసరమనుకుంటేనే నీళ్లు జత చేయాలి) పెద్ద నిమ్మకాయ పరిమాణంలో ఉండలు చేసి పక్కన ఉంచాలి ఒక్కో ఉండను పరాఠాలా జాగ్రత్తగా ఒత్తి, పెనం మీద వేసి రెండు వైపులా నూనె వేసి కాల్చాలి కుర్మాతో కాని, పెరుగుతో కాని తింటే రుచిగా ఉంటాయి.

**క్యాలీ ఫ్లవర్ 65 :** కావలసినవి: క్యాలీఫ్లవర్ – 1 (మీడియం సైజుది)బీ కరివేపాకు – 3 రెమ్మలుబీ మైదా పిండి – 2 టేబుల్ స్పూన్లుబీ బియ్యప్పిండి – 1 టేబుల్ స్పూనుబీ కార్న్ ఫ్లోర్ – 1 టేబుల్ స్పూనుబీ మిరప కారం – 2 టీ స్పూన్లుబీ గరం మసాలా – ఒక టీ స్పూనుబీ ఉప్పు – తగినంతబీ పసుపు – పావు టీ స్పూనుబీ అల్లం వెల్లుల్లి ముద్ద – రెండు టీ స్పూన్లుబీ నూనె – వేయించటానికి తగినంత.

**తయారీ:** ఒక పాత్రలో మైదా పిండి, బియ్యప్పిండి, కార్న్ ఫ్లోర్, మిరప కారం, గరం మసాలా, ఉప్పు, అల్లం వెల్లుల్లి ముద్ద వేసి కొద్దిగా నీళ్లు జత చేసి కలపాలి క్యాలీఫ్లవర్‌ను శుభ్రం చేసి, చిన్న చిన్న ఫ్లవర్స్‌లా వచ్చేలా విడదీయాలి ఒక పాత్రలో నీళు ,, పసుపు, కొద్దిగా ఉప్పు వేసి స్టౌ మీద ఉంచి కొద్దిగా వేడయ్యాక, విడదీసిన క్యాలీఫ్లవర్‌ను అందులో వేసి కొద్దిసేపు ఉడికించి తీసేసి, కలిపి ఉంచుకున్న పిండి మిశ్రమానికి జత చేయాలి స్టౌ మీద బాణలిలో నూనె కాగాక, కొద్దికొద్దిగా తీసుకుంటూ నూనెలో వేసి బాగా వేగాక, పేపర్ టవల్ మీదకు తీసుకోవాలి కరివేపాకుతో అలంకరించి వేడివేడిగా సర్వ్ చేయాలి అన్నం, చపాతీలలోకి మాత్రమే కాదు, స్నాక్‌లా తిన్నా కూడా రుచిగా ఉంటుంది.

**క్యాలీ ఫ్లవర్ బోండా** కావలసినవి: క్యాలీ ఫ్లవర్ – అర కేజీ (చిన్న చిన్న పువ్వులుగా విడదీసుకోవాలి)బీ సెనగ పిండి – పావు కేజీబీ బియ్యప్పిండి – 50 గ్రా.బీ పచ్చి మిర్చి – 7బీ మిరప కారం – అర టీ స్పూనుబీ ఉప్పు – తగినంతబీ నూనె – 2 టేబుల్ స్పూన్లు (పిండి కలుపుకోవటానికి)బీ జీలకర్ర – అర టీ స్పూనుబీ కొత్తిమీర తరుగు – 2 టేబుల్ స్పూన్లుబీ బేకింగ్ సోడా – పావు టీ స్పూనుబీ నీళ్లు – తగినన్నిబీ నూనె – వేయించడానికి తగినంత.

**తయారీ:** పచ్చి మిరపకాయలను శుభ్రంగా కడిగి మిక్సీలో వేసుకుని మెత్తగా చేసుకోవాలి జీలకర్ర జత చేసి మరోమారు మిక్సీ పట్టి, ఒక ప్లేటులోకి తీసుకోవాలి క్యాలీఫ్లవర్ తరుగును ఉప్పు వేసిన గోరు వెచ్చని నీళ్లలో శుభ్రంగా కడిగి, మంచినీళ్లు జత చేసి, స్టౌ మీద ఉంచి, కొద్దిగా ఉడికించాలి ఒక పాత్రలో సెనగ పిండి, బియ్యప్పిండి, ఉప్పు వేసి బాగా కలపాలి నూనె జత చేసి మరోమారు ఉండలు లేకుండా బాగా కలపాలి

తగినన్ని నీళ్లు జత చేసి బజ్జీల పిండిలా కలుపుకోవాలి మిరప కారం, పచ్చిమిర్చి ం జీలకర్ర మిశ్రమం జత చేసి మరోమారు కలపాలి చివరగా కొత్తిమీర జత చేసి మరోమారు కలిపి, మూత పెట్టి, అరగంటసేపు పక్కన ఉంచాలి స్టౌ మీద బాణలిలో నూనె వేసి కాగనివ్వాలి కలిపి ఉంచుకున్న పిండికి బేకింగ్ సోడా జత చేయాలి

కొద్దిగా ఉడికించుకున్న క్యాలీఫ్లవర్ ముక్కలను బొండాల మాదిరిగా పిండిలో ముంచుతూ నూనెలో వేయాలి బంగారు రంగులోకి వచ్చేవరకు వేయించి, పేపర్ టవల్ మీదకు తీసుకోవాలి సాస్, కెచప్, చట్నీలతో సర్వ్ చేయాలి.(నూనెలో వేయించినవి తిన్న తరవాత మజ్జిగ తాగితే మంచిది. నూనె పదార్థాలకు మజ్జిగ విరుగుడుగా పనిచేస్తుంది)

**గోబీ మంచూరియా :** కావలసినవి: క్యాలీఫ్లవర్ – 1బీ మైదా పిండి – కప్పుబీ కార్న్ ఫ్లోర్ – కప్పుబీ పచ్చి మిర్చి – 6బీ అల్లం తురుము – టీ స్పూనుబీ వెల్లుల్లి ముద్ద – టీ స్పూనుబీ ఉప్పు – తగినంతబీ ఉల్లి తరుగు – కప్పుబీ ఉడికించిన బఠాణీ – కప్పుబీ సోయా సాస్ – టీ స్పూనుబీ అజినమోటో– అర టీ స్పూనుబీ నూనె– డీప్ ఫ్రైకి సరిపడాబీ ఉల్లికాడల తరుగు – పావు కప్పు.

**తయారీ:** ముందుగా క్యాలీఫ్లవర్‌ను శుభ్రంగా నీళ్లతో కడిగి చిన్నచిన్న ముక్కలుగా కట్ చేసి కొద్దిగా ఉడికించాలి మిక్సీలో



పచ్చిమిర్చి, అల్లం, వెల్లుల్లి వేసి మెత్తగా చేయాలి

పెద్ద పాత్రలో క్యాలీ ఫ్లవర్ తరుగు, అల్లం వెల్లుల్లి పచ్చిమిర్చి ముద్ద, ఉడికించిన బఠాణీ, ఉల్లి తరుగు, ఉప్పు వేసి బాగా కలపాలి

కార్న్‌ఫ్లోర్, మైదా పిండి వేసి పకోడీల పిండిలా కలపాలి (నీళ్లు పోయకూడదు)

బాణలిలో నూనె కాగాక క్యాలీఫ్లవర్ మిశ్రమాన్ని చిన్న చిన్న మంచూరియాలుగా వేసి దోరగా వేయించి కిచెన్ న్యాప్‌కిన్ మీదకు తీసుకోవాలి వేరొక బాణలిలో కొద్దిగా నూనె వేసి కాగాక వెల్లుల్లి రెబ్బలు, అల్లం తురుము, పచ్చి మిర్చి తరుగు, ఉల్లి కాడల తరుగు వేసి వేయించాలి తయారైన మంచూరియాలను వేసి అన్నీ కలిసేలా కలుపుతుండాలి

చిన్న గిన్నెలో కొద్దిగా కార్న్‌ఫ్లోర్, తగినన్ని నీళ్లు వేసి పల్చగా పిండి కలిపి, బాణలిలోని మంచూరియాల మీద వేసి కలపాలి సోయాసాస్, అజినమోటో వేసి మరోమారు కలిపి రెండు నిమిషాలలో దింపేసి, టొమాటో సాస్‌తో సర్వ్‌చేయాలి.

## విద్యార్థులకు అవగాహన సదస్సు కల్పించిన ప్రాజెక్టు కోఆర్డినేటర్ సాక్కు బాయ్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కొల్చారం మండలం లో కోల్చారం గ్రామం లో కె. జీ. బి.వి పాటశాల లో కార్పెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రాజెక్టు కోఆర్డినేటర్ సాక్రు బాయ్ విద్యార్థులతో మాట్లాడుతూ మాట్లాడుతూ సమాజంలో మొదటగా ఆడపిల్లలకు రక్షణ అనేది తప్పనిసరి అవసరం. అందుకని బాలల హక్కుల పరిరక్షణలో భాగంగా కార్పెట్ స్వచ్ఛంద సంస్థ ముందుకు నడుస్తూ బాల్యవివాహాలు చేయకూడదు బాలల హక్కులు కాపాడే విషయంలో అందరి దండలతో బాలల హక్కులు కాపాడాలి సున్నా నుంచి 18 సంవత్సరాల పిల్లలందరినీ వారికి ఉన్న హక్కుల్ని కాపాడాలన్నారు. సమాజంలో అందరికీ చదివే మూలం అన్నారు బాలికల కోసం ప్రభుత్వం ఎన్నో రకాలుగా రక్షణ కోసం చేస్తుందన్నారు. ఈరోజుల్లో మీరందరూ బాగా చదువుకుంటేనే మీ కుటుంబానికి దేశానికి ఆదర్శమన్నారు అలాగే విద్యార్థుల చేత బాల్య వివాహాలు చేయవద్దు అని ప్రతిజ్ఞ చేయించడం అలాంటివి మాకు వినపడుతే మేము సంబంధిత అధికారులకు 1098 నంబర్ కు ఫిర్యాదుచేస్తాంఅన్నారు.జరిగింది.ఈ కార్యక్రమం లో సంస్థ కోఆర్డినేటర్ సాకృ సంస్థ ప్రతినిధి సత్యనారాయణ పాటశాల సిబ్బంది లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బురదలో భవనాలు.. కాసుల వేటలో ఎమ్మెల్యే

- అభివృద్ధి పనులు గాలి మాటలు
- నూతన కలెక్టరేట్, డబుల్ బెడ్ రూం పరిశీలించిన కాంగ్రెస్ నేతలు
- ప్రజల అవస్థలు పట్టని పాలకులు
- రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ తీవ్ర ఆరోపణలు



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )మెదక్ లో అభివృద్ధి బురద కుంటలా తయారైందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ ఎద్దేవ చేశారు. శుక్రవారం నాడు ఆయన కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి నూతన కలెక్టరేట్, రెండు పడక గదుల నిర్మాణ కాలనీలను సందర్శించారు. ఈ సందర్భంగా జోరు వానలు అక్కడి పరిస్థితులను తెలుసుకున్న ఆయన మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి పాలన తీరుపై తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రజలు బురద కుంటలు అవస్థలు పడుతుంటే మెదక్ ఎమ్మెల్యే మాత్రం కాసుల వేటలో లీనమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టరేట్ నిర్మాణం లోపభోయిష్టంగా ఉందని, లోతట్టు ప్రాంతాల్లో కలెక్టరేట్ నిర్మించడం ద్వారా తీవ్ర సమస్యలు తలెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చుట్టూరా నీరు చేయడంతో కలెక్టరేట్ భవనం ద్వీపకల్పంగా మారిందన్నారు. కాలనీల సమస్యలు గాలికి వదిలేసారని మండిపడ్డారు. ప్రజలు మెదక్ పట్టణంలో ఎదుర్కొంటున్న సమస్యలు గత తొమ్మిది ఏళ్లుగా పడకేసాయన్నారు. సీసీ రోడ్ల నిర్మాణం లేక డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలు వర్ణనాతీతమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మౌలిక సదుపాయాల కల్పనలో పాలకులు విఫలమయ్యారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ హాఫీజ్ మొల్సాబ్, కౌన్సిలర్ రాజలింగం, మాజీ కౌన్సిలర్ విక్రమ్, సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ షేక్ సల్మాన్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు సంజీవ్, నాగిరెడ్డి, పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ చౌదరి,జకారియా, బిక్షపతి, ప్రభాకర్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ లో చేరికలు

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు**



మంథని (ప్రశ్న న్యూస్) మంథని మండలం విలోచవరం గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ కొరవెన రవి ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన 30 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. మీసాల రాజు, మీసాల సంతోష్, అనసూరి జగన్, రాగం శ్రీను, కంఠం రమేష్, ఆర్ఎంపీ డాక్టర్ భాస్కర్, ఆరేపల్లి అనిల్, నరెడ్ల సంతోష్, నరెడ్ల రవి, రాగం ప్రవీణ్, బుద్ధార్థి మల్లేష్, బుద్ధార్తి సిద్దు, అక్కపాక మహేష్, కొండపర్తి బిట్టు, కురు శ్రీకాంత్, కాజీపేట విక్కీ, మంథని రాజశేఖర్, రోడ్డ రాజేశ్వరరావు, కాజీపేట ప్రశాంత్, మీసాల నరేష్ లకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఏఐసిసి కార్యదర్శి, మాజి మంత్రి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనపైన విసుగిపోయిన రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అని వర్గలకు న్యాయం చేకూరుతుందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల ఈ ప్రాంతాలకు సంబంధించి ముంపుకు గురికావడాం తప్ప అదనంగా ఒక ఎకరం కూడా సాగు కాలేదని విమర్శించారు.ఈ ప్రాంతంనికి సంబంధించి రెండు లిఫ్టులు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి కూడా నీర%శీ%దించాలన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఈ ప్రాంతానికి లిఫ్ట్ ఏర్పటు చేసి ఈ ప్రాంతా రైతన్నలకు సస్యస్యమలం చేస్తాం అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంథని రాజేశం, మూస్కుల సురేందర్ రెడ్డి,కా టం నారాయణ, ఎరుకల ప్రవీణ్, కుడుదుల వెంకన్న, వేరవేణ లింగయ్య యాదవ్,పెంటరి రాజు,ఉరవకొండ గణేష్,ఆరెల్లి కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పార్వతీ సరస్వతి బ్యారజ్ లను పరిశీలించిన రామగుండం సీపీ రెమా రాజేశ్వరి



మంథని( ప్రశ్న న్యూస్ ) రామగుండం పోలీస్ కమిషనరేట్ గోదావరిఖని సబ్ డివిజన్ మంథని పోలీస్ స్టేషన్ పరిధిలోని పార్వతీ బ్యారేజ్, సరస్వతి పంప్ హౌస్ లని రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి ఐపిఎస్., (డిఐజి), పెద్దపల్లి డీసీపీ వైభవ్ గైక్వాడ్ ఐపిఎస్, మంచిర్యాల డీసీపీ సుదీర్ కేకన్ ఐపిఎస్., లతో కలిసి శుక్రవారం పరిశీలించడం జరిగింది. గత రెండు రోజులుగా పడుతున్న వర్షం కారణంగా పంప్ హౌస్ లోకి భారీ వరద నీరు చేరే అవకాశం ఉండడం తో పంప్ హౌస్ ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి నీటిమట్టం వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. మంథని పట్టణం లోని బొక్కల వాగును పరిశీలించడం జరిగినది. అదేవిధంగా వరదనీటి కారణంగా గోదావరి పరివాహక ప్రాంతాలు ముంపుకు గురయ్యే అవకాశం ఏమైనా ఉంటే ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించడం జరిగింది.ఏదైనా అత్యవసర పరిస్థితి ఉన్నట్లయితే వెంటనే అధికారులకు తెలియజేయాలని వారికి సూచించడం జరిగింది. సీపీ వెంట గోదావరిఖని ఏసీపీ తులా శ్రీనివాస్, మంథని సీఐ సతీష్, ఎస్ఐ ఆది మధుసూదన్, రామగిరి ఎస్ఐ రవి ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## హరిత హారం కార్యక్రమం విజయవంతం చేయాలి

## -మున్సిపల్ చైర్పర్సన్ పుట్ట శైలజ



మంథని( ప్రశ్న న్యూస్ ) మంథని మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరిత హారం కార్యక్రమము భాగంగా ఈ సంవత్సరం కూడా ప్రజలకు అవసరమగు మొక్కలను పంపిణీ చేయాలి.మున్సిపల్ కార్యాలయానికి వచ్చి మీ యొక్క సమాచారం మా సిబ్బందికి నమోదు చెప్పించి నచ్చిన మొక్కలు తీసుకోగలరని కోరుతున్నాం.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి మున్సిపల్ చైర్పర్సన్ పుట్ట శైలజ



మంథని( ప్రశ్న న్యూస్)అతి భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ కోరారు. మున్సిపల్ ప్రజలు గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల తోతట్టు ప్రాంతం (గోదావరి, బొక్కల వాగు సమీపంలో)ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మీకు ఎలాంటి సహాయం కావలసి వచ్చిన పరిష్కరించేందుకు మమ్ములను, మీ వార్డు సంబంధిత కౌన్సిలర్స్ సంప్రదించాలని సూచించారు. పునరావాస కేంద్రాలను కూడా ఏర్పాటు చేస్తున్నామనీ తెలిపారు.అలాగే ప్రజలు వర్షాల వల్ల కలిగే సిజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోనీ చెత్తను మా మున్సిపల్ పారిశుధ్య సిబ్బందికి ఇవ్వగలరు.శిథిలావస్థలో ఉన్న గృహములలో ఉండకూడదని అలాగే విద్యుత్ స్తంభాల దగ్గరకు ఎవరు వెళ్లకూడదని ప్రజలు సూచనలు సలహాలు పాటించగలరు.ప్రజలకు ప్రమాదాలకు తలెత్తకుండా తగు జాగ్రత్తలు ఎప్పటికప్పుడు తీసుకుంటున్నాం అత్యవసర పరిస్థితుల్లో నా నంబర్ 9859318318,9959576738 లకు ఫోన్ చేయాలని కోరారు.

# సీఫెల్ కాలనీ వాసుల అప్రమత్తతతో తప్పిన ముంపు ముప్పు

**కాలనీ అధ్యక్షుడు చాకచక్యంతో కాలనీ సేఫ్**

**పాలకుల నిర్లక్ష్యంతో ఇబ్బంది పడుతున్న పలు కాలనీలు**



మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్) గత నాలుగు రోజులుగా స్థానికంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకి బండ చెరువు పొంగి పొర్లి నాలా ద్వారా సీఫెల్ కాలనీ, కృష్ణా నగర్, షిరిడీ నగర్, లక్ష్మి నరసింహా నగర్ లోతట్టు ప్రాంతాలకి వరద నీరు చేరుకుంది. వెంటనే అప్రమత్తమైన సీఫెల్ కాలనీ అధ్యక్షుడు సుభాష్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులతో నాలా వద్దకు చేరుకున్నారు. నాలాలో వ్యర్థాలు అడ్డుపడి నీరు సరిగ్గా ప్రవహించడం లేదని జిహెచ్ఎంసి విపత్తు నివారణ విభాగానికి తెలపడంతో వెంటనే వారు చేరుకొని నాలాకు అడ్డుపడ్డ వ్యర్థాలని తొలగించడంతో వరద నీరు సాఫీగా వెళ్లిపోయింది. కాలనీ కార్యవర్గ సభ్యులు స్థానికుల యోగ క్షేమాలు విచారించి అప్రమత్తతతో వుండాలని, ఏదన్నా సమస్య ఉంటే వెంటనే తెలపాలని సూచించారు. సీఫెల్ కాలనీ వాసులకోసం కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సుభాష్, ఇతర కార్యవర్గ సభ్యులు సత్వరం స్పందించి కాలనీ ప్రజల యోగక్షేమాల కోసం వారు పడుతున్న తపనని చూసి కృష్ణా నగర్, లక్ష్మి నరసింహా నగర్ వాసులు సీఫెల్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సుభాష్, ఇతర కార్యవర్గ సభ్యులు ఆయన అభినందించారు.

# భౌరంపేట్‌లోని చెరువులను పరిశీలించిన కౌన్సిలర్ ఎన్. శ్రీనివాస్ రెడ్డి



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్ లోగల చెరువులు, కుంటలు నిండి ప్రమాదకరంగా ప్రవహిస్తుండడంతో శుక్రవారం భౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి వాటిని ప్రత్యక్షంగా పరిశీలించారు. చెరువులు, కుంటల యొక్క ప్రమాదకర పరిస్థితులను ఇరిగేషన్ అధికారులు డీ.ఈ, ఏ.ఈలకు ముందస్తు చర్యల్లో భాగంగా ఫోన్‌లో వివరించారు. అందుకు అధికారులు స్పందించి త్వరితగతిన పరిశీలించి ముందస్తు చర్యలు చేపడుతామని చెప్పినట్లు కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భౌరంపేట్ 16వ వార్డ్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మన్నె శేఖర్, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పర్వ మహేష్ యాదవ్, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే కె.పి.వి



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) గంత కొన్ని రోజులగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గాను కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జిడిమెట్ల డివిజన్ పరిధిలోని లోతట్టు ప్రాంతాలు స్ప్రింగ్ ఫీల్డ్ కాలనీ, మీనాక్షి ఎస్టేట్, గోదావరి హెూమ్స్, గాజులరామారం డివిజన్ బాలాజీ లేఔట్, ప్రెస్టీన్ ప్యాలెస్, వోక్షిత్ ఎన్‌క్లేవ్‌లలో శుక్రవారం ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ అధికారులతో కలిసి పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వరద నీరు నిలవకుండా చూడాలని, ఎస్.ఎన్.డీ.పీ ద్వారా చేపడుతున్న నాలా పనులను త్వరతగిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, రాబోయే రోజుల్లో ఈ కాలువ నిర్మాణం ద్వారా వరద ముంపుకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. అదేవిదంగా చుట్టుపక్కల కాలనీలలో ముంపుకు గురవుతున్న వరదనీటి మళ్లించడానికి రూ. 2.40 కోట్లతో త్వరలోనే కాలువ నిర్మాణం కూడా చేపట్టబోతున్నామని, అదేవిధంగా నియోజకవర్గంలో రానున్న రోజుల్లో వరదనీటి ముంపుకు గురి కాకుండా ఒక ప్రణాళిక బద్ధంగా చెర్యలు చేపట్టి వర్షాకాలంలో ఎలాంటి సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఈ. చెన్నరెడ్డి, ఈ.ఈ. కృష్ణ చైతన్య, డి.ఈ.ఈ. పాపమ్మ, ఏ.ఈ. లు సురేందర్ నాయక్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఎల్ఓసి చెక్ ను అందజేస్తున్న మర్రి



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) స్టేషన్ ఘన్పుర్ వరంగల్ జిల్లా కు చెందిన కె.కుమార్ గత కొంత కాలంగా ఆరోగ్య పరిస్థితిబాగా లేక, వైద్య ఖర్చులు తలకు మించిన భారంగా మారడంతో కార్మిక, ఎంప్లాయ్ మెంట్ శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డిని కలిసిన బాధిత కుటుంబ సభ్యులు కె.కుమార్ఆరోగ్య పరిస్థితులు, అలాగే ఆయన ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలు వివరించారు. వేంటనే యుద్ధప్రాతిపదికన రోగికి సంబంధించిన వివరాలను మంత్రి లేఖకు జత చేసి చీఫ్ మినిస్టర్ సెక్రటరీ ఆర్.రాజశేఖర్ రెడ్డి కార్యాలయానికి పంపడంతో, నిమ్స్ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కె.కుమార్ పేరుపై తెలంగాణ సర్కారు రెండు లక్షల యాభై వేల రూపాయల చెక్ విడుదల చేయడంతో ఆ కుటుంబం మంత్రి మల్లారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే కె.కుమార్ కుటుంబ సభ్యులుకంటోన్మెంట్ బిఆరెఎస్ పార్టీ కార్యాలయంలో మల్కాజిగిరి యంపీ నియోజకవర్గం,కంటోన్మెంట్ ఎమ్మెల్యే నియోజకవర్గం ఇన్చార్జ్ మర్రి రాజశేఖర్ రెడ్డి చేతులు మీదుగా ఎల్ఓసి పత్రాన్ని తీసుకున్నారు.

ఆపదసమయంలో ప్రభుత్వం ఆదుకుని ఓ నిండు ప్రాణాన్ని నిలబెట్టింది అని కె.కుమార్ కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఇన్చార్జ్ మర్రి రాజశేఖర్ రెడ్డి,బిఆరెఎస్ సినియర్ నాయకులు ముప్పిడి మధుకర్, తెలంగాణ ఉద్యమకారులు, బిఆరెఎస్

# ఎంపీ నామా ఆతిధ్యం మరువలేం

- ఢిల్లీ విహారయాత్రలో ఎన్నో నేర్చుకున్నాం
- జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ రసూల్





భద్రాద్రి బ్యూరో (ప్రశ్న న్యూస్) సామజికసేవా కార్యక్రమాల్లో రాజకీయ నాయకులకు భిన్నంగా ఉండే ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు బిఆర్ఎస్ పార్టీ లోని ప్రజాప్రతినిధులను ఢిల్లీ విహారయాత్రకు ఆహ్వానించారు. ఎంపీ నామా తన సొంత ఖర్చులతో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను, పార్టీ నాయకులను ఢిల్లీ యాత్రకు తీసుకెళ్ళి చారిత్రాత్మక ప్రదేశాలను చూపించడం హర్షించతగ్గ విషయం. అశ్వారావుపేట, కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని ప్రజా ప్రతినిధులకు, నాయకులకు ఎంపీ నామా నాగశ్వరరావు ఢిల్లీ యాత్రలో తానే దగ్గరుండి మరి రాష్ట్రపతి భవన్ మ్యూజియం, పార్లమెంటు కేంద్ర గ్రంథాలయంలోని అంబేద్కర్ రాజ్యాంగ పుస్తకాలు చూపించి అక్కడి చరిత్రను వివరించారు. అనంతరం తన స్వగృహంలో ప్రజాప్రతినిధులకు ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో అందరికి ఆప్యాయంగా తానే స్వయంగా వడ్డించారని జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ రసూల్ తెలిపారు. డిల్లీలోని చారిత్రాత్మక ప్రదేశాలైన లోటస్ టెంపుల్, కాళీమాత గుడిని, చారిత్రాత్మక కట్టడాలైన తాజ్ మహల్, ఎర్ర కోట, కుతుబ్మినార్, అక్షరధామం, వెస్టన్ కోర్టు, గురుద్వార్, జమా మజీద్, చాందిని బజార్, జంతర్ మంతర్, బిఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయాన్ని సందర్శించినట్టు రసూల్ తెలిపారు. రాబోయే ఎన్నికల్లో వర్గ విభేదాలు విడనాడి, రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా అందరిని సమన్వయం చేసుకుపోవాలని, మరోసారి సీఎం కేసీఆర్ మరోసారి రాష్ట్ర సీఎం అయ్యి హ్యాట్రిక్ విజయం సాధించెందుకు అందరిని కలుపుకొని పోవాలని ఎంపీ నామా నాగేశ్వరరావు తమకు సూచించారన్నారు. తన స్వంత ఖర్చులతో తమను డిల్లీకి పిలిచి ఆతిద్యం ఇచ్చి, పార్లమెంట్ సభ్యులనే భావాన్ని పక్కన పెట్టి విజ్ఞాన యాత్రలో తమతో కలిసి నడిచి, పార్టీ పటిష్టత కోసం తమతో సమావేశం అయిన ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు కు జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సయ్యద్ రసూల్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆయన బాటలో నడిచి పార్టీ హ్యాట్రిక్ విజయం కోసం శాయశక్తుల ప్రయత్నిస్తానని తెలిపారు.

## పీఆర్సీ కమిటీ వేసి మధ్యందర భృతి ప్రకటించాలి

## : సత్యనారాయణ రెడ్డి

- ఇచ్చిన హామీలు ఏమాయె
- ఉద్యోగుల సమస్యల పరిష్కారాని ఈ తాత్సర్యమేంది
- జీఓ.317తో చుట్టు ముట్టిన సమస్యలకు పరిష్కారమేది.
- ఉద్యోగు ఫ్రెండ్లీ ప్రభుత్వ మనేది ప్రకటనలకే పరిమితమా

వెంటనే ఉద్యోగులకు రావలసిన 3 డిఏలను విడుదల చేయాలి.

- ఇండ్ల స్థలాల హామీ మరిచారా దొర




హిమాయత్ నగర్ (ప్రశ్న న్యూస్) పీఆర్సీ గడువు ముగుసినను ప్రభుత్వంలో చలనం లేదని, జీఓ.317 వల్ల ఉద్యోగులు సమస్యల సుడిగుండంలో చిక్కుకుని పెక్కు సమస్యలతో సతమతమవుచున్నను ప్రభుత్వ అలసత్వం దోరణి అక్షేపనీయమని తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (1725-ఎచ్) రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి తీవ్ర అసహనాని వ్యక్తంచేసారు.రాష్ట్ర వైద్యారోగ్య శాఖలో పనిచేసే ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలపై చర్చించి సమస్యల పరిష్కారానికి కార్యాచరణ సిద్దంచేసే నేపద్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతు గత జూన్ తో పీఅర్సీ గడువు ముగిసి పోయిందని వెంటనే నూతన పీఅర్సీ ఏర్పాటుకు కమిటీని వేయడంతో పాటు మద్యంతర భృతిని ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. అలాగే అలాగే ఉద్యోగుల హక్కులు కాలరాచే విధంగా తెచ్చిన జిఓ.317 వల్ల ఉద్యోగులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారని ఈ జీఓ 317 వల్ల ఉత్పన్నమైన సమస్యలను పరిష్కారించాలని ప్రభుత్వంపై ఎంత వత్తిడి పెంచినను ఫలితం లేదని దుయ్యబట్టారు. జిల్లాల్లో పనిచేసే ఉద్యోగుల బాధలు వర్ణనాతీతంమని, నెలంత కష్టపడి జీతభత్యాల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితులు ఎదురయ్యాయని ఆవేదన వ్యక్తంచేసారు. ఉద్యోగుల ఫ్రెండ్లి ప్రభుత్వమనేది కేవలం ప్రకటనలకే సాధ్యమయింది, కాని ఆచరణలో అడుగు ముందుకు వేయకపోగా ఉద్యోగులపై వేదింపులు అధికమయ్యాని ఆక్రోశం వెళ్ళకక్కారు.ప్రత్యేక తెలంగాణ ఏర్పడ్డాక ప్రభుత్వం ప్రకటించిన ఉద్యోగుల ఇండ్ల స్థలాల హామీ ఉసేలేదని విమర్శించారు. అలాగే ఉద్యోగులకు రావలసిన బకాయి డబ్బులు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితులు అఘోరించాయని దుయ్యబట్టారు. ప్రభుత్వం వెంటనే స్పందించికే ఉద్యోగులకు రావలసిన మూడు డిఏలను విడుదల చేసి పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేసి మధ్యంతర భృతిని ప్రకటించాలని, అలాగే గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చుతు జీఓ.317 వల్ల ఉత్పన్నమైన సమస్యలు పరిష్కరిచాలని, ఉద్యోగుల ఇండ్ల స్థలాల హామీని నెరవేర్చే దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఉపాధ్యక్షులు వేణుకుమార్, ప్రధాన కార్యదర్శి ఇందిర శ్రీలక్ష్మి, కోశాధికారి.శాంత్ కుమార్, రాష్ట్రశాఖ ఉపాధ్యక్షులు, గ్రేటర్ హైదరాబాద్ బ్రాంచ్ అధ్యక్షులు వీరేష్ బాబు, కార్యదర్శి జగన్మోహన్ రావు తదితరులు పాల్గోన్నారు.

## కిషన్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన పిట్టా శ్రీనివాస్ రెడ్డి



తార్నాక(ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిగా కిషన్ రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా సుప్రీంకోర్టు హైకోర్టు న్యాయవాది పిట్ట శ్రీనివాస్ రెడ్డి కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# పార్వతి బ్యారేజ్ ను సందర్శించిన ఎమ్మెల్యే శ్రీధర్ బాబు

కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల మంథని ప్రాంతానికి

ఒరిగిందేమీ లేదన్న ఎమ్మెల్యే





మంథని (ప్రశ్న న్యూస్ ) కాళేశ్వరం ప్రాజెక్ట్ తో మంథని ప్రాంత రైతులకు చాలా నష్టమని, బ్యాక్ వాటర్ తో ఏలాంటి ముంపు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టుతో మా నియోజకవర్గం ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదని తేల్చి చెప్పారు. శుక్రవారం పార్వతి బ్యారేజ్ ను సందర్శించి అక్కడే సంబంధిత ఈ ఈ, డి ఈ లు, ఎ ఇ లతో సంబంధిత అధికారాలతో మాట్లాడి బ్యారేజ్ కి సంబంధించి గేట్లు ఎత్తే సమయంలో ముందస్తు జాగ్రత్తగా ప్రజలకు తెలపాలని ముంపు ప్రాంతాల వారికి సమాచారం ఇవ్వాలన్నారు.వారికి తగు ఏర్పాట్ల కొరకు అధికారులకు తెలియజేయాలని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు ఆదేశించారు.బ్యాక్ వాటర్ వల్ల వ్యవసాయ భూములు ముంపుకు గురికాకుండా, ఇళ్లలోకి నివాస ప్రాంతాల్లోకి నీరు రాకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని కాళేశ్వరం ప్రాజెక్టు అధికారలను కోరారు.గోదావరి పరివాహక ప్రాంతంలో ఉంటున్న గ్రామస్తులను, వ్యవసాయదారులను అప్రమత్తం చేయాలని ఏలాంటి నష్టం జరగకుండా చూడాలని కోరారు.కడెం ప్రాజెక్టు లక్ష క్యూసెక్కుల నీరు విడుదల చేసినందున, శ్రీ పాద ఎల్లంపల్లి, రాళ్లవాగునుండి కూడా నీరు సుందిళ్ల బ్యారేజ్ కి చేరుతున్నందున వెంటనే గేట్లు ఎత్తాలని అధికారులకు సూచించారు.ఈ గేట్లు ఎత్తేటప్పుడు ముంపుకు గురయ్యే ప్రమాదం జరగకుండా, ముందస్తుగా రెవెన్యూ పోలీస్ అధికారులతో సమీక్ష చేసుకొని గ్రామస్తులందరిని అప్రమత్తం చేసి ఎలాంటి నష్టం జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న ప్రజలు జాగ్రత్తగా ఉండాలిఆర్ అండ్ బి ,గ్రామ పంచాయతీ రాజ్ అధికారులు రోడ్ల, కుంటలు, ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న వాటిని పరిశీలించి చర్యలు తీసుకోవాలి. వర్షాల వల్ల వ్యాదులు ప్రబలే అవకాశం ఉన్నందున అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచాలని కోరారు. అన్ని చోట్ల బ్లీచింగ్ చేయాలని అధికారులకు తెలిపారు. వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధికారులను ఆదేశించారు. ప్రజలు విద్యుత్ స్తంభాలను ముట్టుకోవద్దని, వైర్ల కింద నిల్చోవద్దని, పాతబడిన ఇండ్లలో నివాసం ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు కోరారు.మంథని మండలం బెస్త పల్లి గ్రామాన్ని సందర్శించి గత సంవత్సరములో బెస్త పల్లి గ్రామంలో కొన్ని ఇండ్లకు బ్యాక్ వాటర్ ద్వారా నీరు రావడం వల్ల పునరావాస కేంద్రాలకు ఉండడంతో ఇప్పుడు పాత పరిస్థితి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు తెలపడం జరిగిందని మీ గ్రామస్తులు ఎలాంటి భయాందోళన గురి కావద్దని, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులను కోరారు.

# కూలిన ఇండ్లలో ఉండరాదు

- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...
- భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు, ప్రజాప్రతినిధులు అప్రమత్తంగా ఉండాలి.
- మెదక్ ఎమ్మెల్యే దేవేందర్ రెడ్డి.



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )మెదక్ జిల్లాలో భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో పాత ఇండ్లలో ప్రజలు ఉండవద్దని సురక్షిత ప్రాంతలకు వెళ్లాలని అప్రమత్తంగా ఉండాలని మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం మెదక్ పట్టణంలో సుడి గాలి పర్యటన చేసి నూతనంగా నిర్మిస్తున్న కలెక్టరేట్ భవన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.కూలిన ఇండ్ల వద్ద తక్షణ చర్యలు చేపడుతూ ఇండ్లు నిర్మించుకోవడానికి మూడు లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందజేస్తామన్నారు.భారీ వర్షాల పడుతున్న నేపథ్యంలో చెరువులు కట్టలు తెగే అవకాశం ఉన్నందున ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని వారికి సూచించారు.మెదక్ జిల్లాలో వర్షాలు పడి అక్కడా అక్కడ ఇబ్బంది కర పరిస్థితి ఏర్పడింది అన్నారు. ఎప్పటికప్పుడు అధికారులతో ప్రజాప్రతినిధుల తో సమీక్షించి పర్యవేక్షణ చేస్తు చర్యాలు చేపట్టమని మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి పేర్కొన్నారుమెదక్ నియోజకవర్గంలో ఎక్కడ ఏ సమస్య ఉన్న తక్షణమే స్పందిస్తూ పాలకవర్గం ప్రజాప్రతినిధులు తిరుగుతూ సహాయక చర్యలు చేపడుతున్నారు అని తెలిపారు.మెదక్ పట్టణం లో %ఎఅ% కెనాల్ పొంగిపొర్లడం వలన పట్టణంలో కొన్ని కాలనిలో నీళ్లు వచ్చయని అగ్నిమాపక సిబ్బంది సహాయ సహకారాలు తీసుకుని రోడ్ పైకి నీళ్ళు రాకుండా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు..అవసరం ఉన్న చోట రోడ్ల మరమ్మతులు ,డ్రైన్స్ నిర్మి%శీ%చాలని అధికారుల కు ఆదేశాలు ఇవ్వడం జరిగింది అన్నారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్,వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ అంజ గౌడ్, హవేళిఘనపూర్ మండలం పార్టీ అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు రాగి. అశోక్,శ్రీధర్ యాదవ్, సాయిరాం,పడాల సతీష్, గంజి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదానికి గురైన గుంతను పూడ్చిన సర్పంచ్ స్వర్ణలత భాగ్యరాజ్



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ )మెదక్ జిల్లా చేగుంట మండలం చందాయిపేట గ్రామ శివారులోని పిఆర్ రోడ్డు గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి నడిరోడ్డు మీద పెద్ద గుంత పడినందున స్థానిక సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ దృష్టికి తెలియజేయంగనే అక్కడికి వెళ్లి వెంటనే ప్రమాదం జరగకుండా గుంతలో కొమ్మలను పెట్టడం జరిగింది. మరియు పిఆర్ అధికారులకు కూడా తెలియజేయడం తెలపడంతో . రోడ్లపై వెళ్లే ప్రయాణికులు జాగ్రత్తగా వెళ్లాలని సూచించిన గ్రామ సర్పంచ్ బుడ్డ స్వర్ణత భాగ్యరాజు తెలిపారు.

# ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారిని రాజ్యలక్ష్మి ఆకస్మిక మరణం



మంథని( ప్రశ్న న్యూస్ )విద్యాధికారిని మృతి పట్ల సంతాపంమంథని: కరీంనగర్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిని రాజ్యలక్ష్మి ఆకస్మిక మరణం పట్ల తెలంగాణ ఎకానమిక్స్ ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావుల తిరుమల్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. అర్థ శాస్త్ర అధ్యాపకురాలిగా, జిల్లా అధికారిగా ఎన్నో సేవలు అందించిన రాజ్యలక్ష్మి శుక్రవారం గుండెపోటు తో మృతి చెందడం బాధాకరం అన్నారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని, ఆమె సేవలు మరువలేనివన్నారు.

## మైనార్టీలకు మంత్రి హరీష్ క్షమాపణ చెప్పాలి

- కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఖాన్



భద్రాద్రి బ్యూరో (ప్రశ్న న్యూస్) నిన్న జరిగిన ఓ మైనార్టీ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి హరీష్ రావు ముస్లిం మైనారిటీలకు కించపరిచేలా పకీర్ ముస్లింలని అనడాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్ ఖండించారు. ఎన్నికలు సమీపిస్తున్న చివరి రోజుల్లో ముస్లిం మైనార్టీలకు లక్ష రూపాయలు రుణాలు ఇస్తామని చెప్పడం సిగ్గుచేటని, పదేళ్లలో గుర్తురాని ముస్లిం మైనార్టీలు ఇప్పుడు గుర్తుకొచ్చారా అంటూ నిలదీశారు. మీ మాయ మాటలకు కల్లిబొల్లి మాటలును నమ్మే అంత వెర్రి గొర్రెలం కాదని, ముందు బిసిలకు ఇస్తామన్న లక్ష రూపాయల రుణాన్ని పూర్తిస్థాయిలో ఇవ్వాలని, %ఎ%అరకొరగా ఇచ్చి ఇచ్చామని డబ్బా కొట్టుకోవడం తప్ప మీరు ఇచ్చింది ఏమీ లేదన్నారు. హరీష్ రావు ముస్లిం మైనార్టీలను ఫకీర్లు అన్న మాటకు క్షమాపణ చెప్పాలని, క్షమాపణ చెప్పే అంతవరకు కాంగ్రెస్ పార్టీ పక్షాన పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మండల మైనార్టీ ఉపాధ్యక్షులు నయీమ్, హుస్సేన్, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్ ఘటన తీవ్ర ఆవేదనకు గురిచేసింది..!!

రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) మణిపూర్ ఘటపై స్పందించిన తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డిమానవత్వానికి మాయని మచ్చ మణిపూర్ ఘటన సునితా లక్ష్మారెడ్డియావత్ భారతావనికే సిగ్గు చేటురాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీతా లక్ష్మారెడ్డిమణిపూర్‌లో ఇద్దరి గిరిజన మహిళలను వివస్త్రలను చేసి, ఊరేగించిన దుర్ఘటన తనను తీవ్రంగా కలిచివేసిందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. ఇలాంటి దుర్ఘటనతో యావత్ భారతావణి సిగ్గుతో తలదించుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సునీతా లక్ష్మారెడ్డి ట్వీట్ చేశారు. అటువంటి దుర్మార్గమైన ఘటనలు చోటు చేసుకోకుండా కేంద్ర ప్రభుత్వం, మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. మానవత్వానికే ఇదొక మాయని మచ్చగా మిగిలపోతుందని ఆవేదన చెందారు. మణిపూర్‌లో ఇద్దరు గిరిజన మహిళలపై జరిగిన ఘటన అమానుషం, చాలా బాధాకరం. నన్న తీవ్ర ఆవేదనకు గురిచేసింది. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూన్నాను. ఇలాంటి ఘటనలు మానవత్వానికి మాయని మచ్చ, యావత్ భారతదేశానికి సిగ్గుచేటు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్రం, మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాలు దుర్మార్గులను కఠినంగా శిక్షించి, ఆ మహిళలకు న్యాయం జరిగేలా చూడాలి. వారికి అండగా ఉంటాయని ఆశిస్తున్నాను' అంటూ చాలా వేదనతో ఆమె ట్వీట్ చేశారు.

## మెదక్ కలెక్టర్ ఆఫీస్ ప్రారంభోత్సవానికి పడవలు తీసుకుని రండి

సీఎం కేసీఆర్ కు పిసిసి అధికార ప్రతినిధి

మ్యాడం బాలకృష్ణ సలహా

నూతన కలెక్టర్ ఆఫీస్ మొత్తం పరిశీలిస్తే

ముందు నుయ్యి వెనక గొయ్యి తప్ప ఏమి లేదు



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )జోరు వానలో నూతనంగా నిర్మించబడుతున్న కలెక్టర్ ఆఫీస్ ను సందర్శించిన పిసిసి అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ మాట్లాడుతూ ప్రతిపక్షాలు, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ తరపున కలెక్టర్ ఆఫీస్ కొరకు ఎన్నుకోబడ్డ స్థలం లోతట్టు ప్రాంతంలో ఉంది అని మెయిన్ రోడ్డు నుండి దాదాపు 10 ఫీట్ల లోపలికి ఆ స్థలం ఉంటుందని అక్కడ నిర్మాణాలు చేపడితే వర్షాకాలం ఆఫీస్ మునిగిపోయే ప్రమాదం ఉంది అని తాను ఎన్నిసార్లు విన్నవించుకున్నా అధికారులు కానీ ఎమ్మెల్యే కానీ పెడచెవిన పెట్టి ఇక్కడ నిర్మాణం ప్రారంభించారని ప్రారంభోత్సవానికి ముందే నీళ్లు నిండుకొని పరిస్థితి దారుణంగా తయారైందని వివరించారు.మీరు మెదక్ చేస్తున్న అభివృద్ధి ఇదా అని జిల్లా మంత్రి హరీష్ రావు ని ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ని అధికారులను ప్రశ్నించారు. అన్ని జిల్లాలలో కలెక్టర్ ఆఫీసులో ప్రారంభం అయినా మన మెదక్ లో ఇంకా ప్రారంభోత్సవానికి నోచుకోలేదని అభివృద్ధిలో వెనకబడిన మెదక్ కలెక్టర్ ఆఫీస్ విషయంలోనూ రాష్ట్రంలో ఆఖరి స్థానంలో ఉందని ఎద్దేవా చేశారు. ఈ సందర్శనలో మ్యాడం బాలకృష్ణ తో పాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫీజ్ మోల్సాబ్, కౌన్సిలర్ రాజలింగం, మాజీ కౌన్సిలర్ విక్రమ్, సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ షేక్ సల్మాన్, నాగిరెడ్డి, %వాఒ% సెల్ వైస్ ప్రెసిడెంట్ సంజీవ్, పట్టణ కోఆర్డినేటర్ నవీన్ చౌదరి, జకారియా, బిక్షపతి, ప్రభాకర్ తో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# నీటిని ఎత్తడం..సముద్రంలోకి వదలడం

కాళేశ్వరం సమీపంలోని లక్ష్మీ (మేడిగడ్డ) పంపుహౌస్ నుంచి గోదావరి జలాలను 12రోజులపాటు గ్రావిటీ కెనాల్ ద్వారా సరస్వతీ(సుందిళ్ల) బ్యారేజీలోకి ఎత్తిపోసింది. 17 నుంచి వర్షాలు పడుతుండడంతో మానేరు వాగు నుంచి భారీగా వరద నీరు వస్తోంది. దీంతో పాటు ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి కూడా నీటిని విడుదల చేశారు. ఫలితంగా సరస్వతీ బ్యారేజీకి భారీగా నీరు చేరుతోంది. ఆ బ్యారేజీలో 10.87 టీఎంసీల సామర్థ్యానికిగానూ తొమ్మిది టీఎంసీల వరకు నీరు చేరింది.

### దిగువకు విడుదల చేశారు

నీరు భారీగా చేరడంతో గురువారం తెల్లవారు జామున 15 గేట్లు ఎత్తి 18,900 క్యూసెక్కుల వరద నీటిని దిగువకు విడుదల చేశారు. సాయంత్రానికి ఇన్‌ఫ్లో తగ్గటం, బ్యారేజీలో 7.72 టీఎంసీల నీరే ఉండటంతో రెండు గేట్లు మాత్రమే ఎత్తి 900 క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు. ఇలా ఒక్క రోజులోనే సుమారు రెండు టీఎంసీల నీటిని దిగువకు విడుదల చేయడం ఇక్కడ గమనార్హం. వర్షాలు మరో నాలుగైదు రోజులు ఉన్నాయని వాతావరణ శాఖ చెబుతోంది. దీంతో 12 రోజుల పాటు ఎత్తిన నీళ్లను కూడా మళ్లీ గోదావరిలోకి విడుదల చేయాల్సి వస్తోంది. ఆ నీరు ఎత్తిపోయడానికి రోజూ ఐదు నుంచి ఏడు మోటార్లు రన్ చేశారు. ఇప్పుడా నీరంతటినీ దిగువకు విడుదల చేయడమంటే కరెంట్ బిల్లులు, అధికారుల శ్రమ వృథా గోదావరిలో పోసినట్టే.

### 100 టీఎంసీలను సముద్రంలోకి తిరిగి వదిలేశారు

2018లో కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభించారు. ఇప్పటిదాకా ప్రభుత్వ లెక్కల ప్రకారం 169 టీఎంసీల నీటిని ఎత్తిపోశారు. కానీ, వర్షాల కారణంగా బ్యారేజీలు నిండాయి. వాస్తవానికి వర్షాలు కురుస్తాయనే అంచనా ఉన్నప్పటికీ ఇలా ఎందుకు చేశారో అంతు పట్టకుండా ఉంది. ఇక అందులో 100 టీఎంసీలను సముద్రంలోకి తిరిగి వదిలేశారు. ఇప్పుడు కూడా మేడిగడ్డకు 5.56 లక్షల క్యూసెక్కులకు పైగా వరద వస్తున్నది. అధికారులు వచ్చిన వరదను వచ్చినట్లే దిగువకు వదులుతున్నారు. అసలు పంపుల జోలికి మాత్రం పోవడం లేదు. వరదల సీజన్‌లో పంపులు నడిపించి ఎత్తిపోసిన నీటినంతా దిగువకు వదిలిపెట్టి, పరువు పోగొట్టుకునేకన్నా మౌనంగా ఉండటమే మేలని అధికారులు భావిస్తున్నారు. సుందిళ్లలో సగానికి పైగా మేడిగడ్డ బ్యారేజీ నుంచి ఎత్తిపోసిన నీరే ఉండటం ఇక్కడ విశేషం. ఈ నీళ్ల న్నీ తిరిగి సముద్రంలోకి వదిలిపెడుతున్నారు. కడెం నుంచి ఎల్లంపల్లికి నీరు చేరిత, అవీ మేడిగడ్డ ద్వారా గోదావరిలో కలుస్తున్నాయి. ఇలా ఎటు చూసుకున్నా పెద్ద ప్రయోజనం కన్పించడం లేదు. మొత్తానికి ఎత్తి పోసిన నీళ్లు తిరిగి గోదావరిలోకి విడుదల చేస్తుండటం పట్ల అటు ప్రభుత్వం, ఇటు అధికారుల పనితీరు ప్రస్ఫుటంగా కన్పిస్తున్నాయి. అన్నట్టు ఈ విద్యుత్ చార్జీల భారం ఇప్పటికే సర్కారుకు తడిసి మోపెడవుతోంది. తాజాగా మోటార్లను నడిపించారు. మరి ఆ లెక్క ఎంతయిందో?

## గుజరాత్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు

వాదిస్తున్నారు.

### ఇదీ జరిగింది

పరువు నష్టం దావా కేసులో గుజరాత్ హైకోర్టు స్టే పిటిషన్‌ని కొట్టేసిన నేపథ్యంలో రాహుల్ గాంధీ సుప్రీంకోర్టుని ఆశ్రయించారు. గుజరాత్ హైకోర్టు తీర్పుని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. 2019లో ఎన్నికల ప్రచారంలో మోదీ ఇంటి పేరుపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారంటూ ఓ బీజేపీ నేత సూరత్ కోర్టులో పిటిషన్ వేశారు. ఈ కేసు విచారణ చేపట్టిన కోర్టు రాహుల్‌ని దోషిగా తేల్చింది. రెండేళ్ల జైలు శిక్ష కూడా విధించింది. అయితే ఈ తీర్పుని సవాలు చేస్తూ గుజరాత్ హైకోర్టులో స్టే పిటిషన్ వేశారు రాహుల్. దీనిపై విచారణ చేపట్టిన గుజరాత్ కోర్టు ఈ పిటిషన్‌ని తిరస్కరించింది. జులై 7న ఈ పిటిషన్‌ని కొట్టేసింది. దీన్ని సవాలు చేస్తూ వారం రోజుల తరవాత రాహుల్ గాంధీ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు.ప్రధాని మోదీపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కేసులో కాంగ్రెస్ ఎంపీ, సీనియర్ నేత రాహుల్ గాంధీని సూరత్ కోర్టు దోషిగా తేల్చింది. రెండేళ్ల జైలు శిక్ష కూడా విధించింది. 2019లో కర్ణాటకలో ఎన్నికల ప్రచారం చేసిన క్రమంలో మోదీ ఇంటిపేరుపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు రాహుల్. "దొంగలందరికీ మోదీ అనే ఇంటిపేరే ఎందుకు ఉంటుంది" అంటూ అప్పట్లో ఆయన చేసిన కామెంట్స్ సంచలనమయ్యాయి. బీజేపీ తీవ్రంగా దీనిపై మండి పడింది. ఈ క్రమంలోనే రాహుల్ గాంధీపై పరువు నష్టం దావా దాఖలైంది. దీనిపై విచారణ చేపట్టిన కోర్టు...రాహుల్‌కు శిక్ష విధించింది.

# లోబర్చుకుని పెళ్లి చేసుకోవడం, నాలుగేళ్లకు వదిలేయడం

నాలుగేళ్లు కాపురం చేసి వదిలేయడం అంటూ విరుచుకుపడ్డారు. పైగా ఒకరితో వివాహబంధంలో ఉంటూ ఇంకొకరితో వివాహేతర సంబంధం పెట్టుకుంటారంటూ పవన్‌పై మండిపడ్డారు.అలాంటి వ్యక్తా వాలంటీర్ల గురించి మాట్లాడేది పదేళ్లుగా చంద్రబాబుకు వాలంటీర్‌గా పని చేస్తున్న ప్యాకేజీ స్టార్ అంటూ ధ్వజమెత్తారు సీఎం. వాలంటీర్ల క్యారెక్టర్ ఎలాంటిదో వాళ్ల నుంచి సేవలు అందుకుంటున్న కోట్ల మందికి తెలుసన్నారు. మంచి చేస్తున్న వ్యవస్థలను, మంచి చేసే మనుషులనూ సంస్కారం ఉన్న ఎవరూ విమర్శించరని వాలంటీర్లపై తప్పుడు మాటలకు స్క్రిప్ట్ రామోజీరావుదని నిర్మాత చంద్రబాబైతే నటన, మాటలు అన్నీ దత్తపుత్రుడివే అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వాలంటీర్లలో 60 శాతం మహిళలే ఉన్నారని రాష్ట్రంలోని ప్రతి గడపకు సేవలందిస్తున్నారన్నారు.ఎండ, వాన, వరదలను లెక్క చేయకుండా పని చేస్తున్నారని ఉదయాన్నే తలుపు తట్టి మంచి చెడులు అడిగితే వాళ్ల గురించి ఇలా మాట్లాడటం దారుణమన్నారు. చంద్రబాబు, ఆయన దత్తపుత్రుడు, సొంత పుత్రుడు, బావమరిది క్యారెక్టర్ ఎలాంటిదో అందరినీ తెలుసన్నారు. 'యూట్యూబ్‌లో చూస్తే ఒకరు అమ్మాయిలతో డ్యాన్సులు చేస్తూ, స్విమ్మింగ్‌పూల్‌లో అమ్మాయిలతో కనిపిస్తారు. మరొకరు అమ్మాయి కనిపిస్తే ముద్దులు పెట్టాలి కడుపైనా చేయాలి అంటారు. ఇంకొకరు టీవీ షోకి వెళ్లి బావా మీరు సినిమాల్లో చేశారు నేను నిజంగా చేశాను అంటారు. ఇంకొకడిదేమో బాబుతో పొత్తు బీజేపీతో కాపురం. ఇచ్చేది బీఫాం టీడీపీకి బీ టీం' అంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు ముఖ్యమంత్రి."ఇది కలియుగం కాక మరేమిటి ఇలాంటి వారి మెదడు తెరిచి చూస్తే పురుగులు కనిపిస్తాయి. పబ్లిక్ లైఫ్ అయినా అంతే పర్సనల్ లైఫ్ అయినా అంతే కుళ్లు కుట్రలు కనిపిస్తాయి. బీజేపీతో పొత్తు చంద్రబాబుతో కాపురం చంద్రబాబుపై పోటీ ఒక డ్రామా, బీజేపీతో స్నేహం మరో డ్రామా తనది ప్రత్యేక పార్టీ అన్నది ఇంకో డ్రామా ఎందుకు ఈస్థాయికి దిగజారిపోయారు. వీళ్లు మంచి చేశారు అని చెప్పుకోవడానికి ఏమీ లేదు" అంటూ సీఎం ధ్వజమెత్తారు.ఈ ప్రభుత్వం చేస్తున్న మంచి మరో చరిత ఇది అందరి బిడ్డ చరిత్ర అన్నారు జగన్. పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందించడం గొప్ప కార్యక్రమం అన్నారు. గతంలో ఎన్నడూ లేనవిధంగా సామాజిక న్యాయం అందించి అన్ని వర్గాలకు మంచి చేశామన్నారు. మేనిఫెస్టోలో 90 శాతం హామీలను నెరవేర్చిన చరిత్ర ఉందని రానున్న రోజుల్లో ఈ ప్రభుత్వం గురించి చెడుగా మాట్లాడతారన్నారు. అబద్ధాలను, మోసం చేసేవారిని నమ్మొద్దని ప్రతి ఇంట్లో మంచి జరిగిందా.? లేదా.? అనేది చూడాలన్నారు.

## తెలంగాణ బీజేపీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించిన కిషన్ రెడ్డి

ఉమ్మడి రాష్ట్రంలో రెండు సార్లు, తెలంగాణ ఏర్పడిన 2014లో ఓసారి రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా వ్యవహరించారు.తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన కిషన్ రెడ్డి సభలో మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భావోద్వేగానికి గురయ్యారు. బండి సంజయ్ ను రాష్ట్ర అధ్యక్షునిగా తొలగించిన సమయంలో ఆయన్ను చూసి కన్నీళ్లు వచ్చాయని బాత్రూంకి వెళ్లి ఏడ్చానంటూ తన ఆవేదనను వ్యక్తం చేశారు రాజగోపాల్ రెడ్డి. బండి సంబయ్ ఉన్నతమైన స్థానంలో ఉండాలని కోరుకుంటూనే ఆయన వల్లే తెలంగాణలో బీజేపీ బలపడిందన్నారు. జీహెచ్ఎంసీ, దుబ్బాక, హుజూరాబాద్ ఎన్నికలు సంజయ్ నాయకత్వంలోనే జరిగాయని గుర్తు చేశారు. కేసీఆర్ కు వ్యతిరేకంగా పోరాడేందుకే బీజేపీలో చేరానని పార్టీ మారే ప్రసక్తే లేదని కిషన్ రెడ్డి నాయకత్వంలో పని చేస్తానని ప్రకటించారు. మునుగోడులో నైతిక విజయం బీజేపీదే అన్నారాయన. బీజేపీ %--% బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటే అని ప్రచారం చేస్తున్నారని ఎప్పటికీ అలా జరగదన్నారు రాజగోపాల్ రెడ్డి. కిషన్ రెడ్డి బాధ్యతల స్వీకరణలో బండి సంజయ్ గురించి రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యాయి. ఈ ఏడాది చివర్లో జరిగే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల కొరకు బీజేపీ జాతీయ నాయకత్వం సంస్థాగత మార్పులు చేసింది.ఈ క్రమంలోనే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బండి సంజయ్ ను తప్పించి ఆయన స్థానంలో కిషన్ రెడ్డిని నియమించింది. బండి సంజయ్ ను బీజేపీ జాతీయ నాయకత్వంలోకి తీసుకుంది. 2024 ఎన్నికల్లో దక్షిణాది రాష్ట్రాల్లో అత్యధిక స్థానాలను దక్కించుకోవాలని బీజేపీ వ్యూహరచన చేస్తుంది. ఈ క్రమంలోనే ఇటీవలనే హైద్రాబాద్ లో బీజేపీ దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షులతో జేపీ నడ్డా సమావేశమయ్యారు. దక్షిణాదిలో వచ్చే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. దక్షిణాదిలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో అధికారంలోకి రావాలని బీజేపీ ప్రయత్నిస్తోంది.

## ముంపు ప్రాంతాలపై

స్పెషల్ ఫోకస్ పెట్టండవచ్చే మూడు రోజుల పాటు భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆదిలాబాద్, పెద్దపల్లి, కరీంనగర్, మహబూబాబాద్, హనుమకొండ, భువనగిరి జిల్లాల్లోనూ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

## అవినీతి ఆరోపణలు నిరూపించాలి

గ్రామ సింహాలు ఉన్నాయని తెలిపారు. ఎంపీ అర్వింద్ బాల్కొండలో అతిగా, అసభ్యంగా మాట్లాడారని మండిపడ్డారు. ప్రజలే ఆయనకు బుద్ధి చెప్పాలని అన్నారు. తెలంగాణలో సంపద సృష్టించడం అవినీతి రహిత పాలను అందిస్తున్నామన్నారు. బీజేపీ కాంగ్రెస్ పాలనలో అవినీతి జరగలేదా అని ప్రశ్నించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ డబ్బులు ఏ కుటుంబం తిన్నదో ప్రజలకు తెలుసని చురకలంటించారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు రెండు కేంద్రీయ విద్యాలయాలు తెచ్చినట్లు తెలిపారు. అదే సమయంలోనే స్పైస్ బోర్డు తెచ్చినా తాను తెచ్చానని ఎంపీ అర్వింద్ చెప్పుకుంటున్నారని విమర్శించారు. ఇప్పుడు తన భర్తపై కూడా ఆరోపణలు చేస్తున్నారని ఆయన పేరు తీసుకు రావాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. తాను, నాన్న రాజకీయాల్లో ఉండడం వల్ల ఎవరేమన్నా సహించామని తన భర్త పేరు వాడడం అస్సలే సరైన పద్ధతి కాదని అన్నారు. పేదల పక్షాన ఉండే పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ, పార్టీలు ఫ్రస్టేషన్ లో మాట్లాడుతున్నాయని మండిపడ్డారు. బీజేపీ, డీఎన్ఏబీఆర్స్ తో మ్యాచ్ కాదని అన్నారు. బంపర్ మెజార్టీతో మళ్లీ గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## టీడీపీ సరికొత్త యాక్షన్ ప్లాన్

గృహసారధులకు చెక్ పెట్టేలా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికలకు సమయం మరింత దగ్గరపడటంతో బూత్ స్థాయి నుంచి పార్టీ యంత్రాంగాన్ని సిద్ధం చేసే పనిలో ఉన్నారు. అందుకే బూత్‌ల వారీగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేశారు.బూత్ స్థాయి నుంచి నియోజకవర్గ ఇన్‌ఛార్జుల వరకు ప్రతి నాయకుడి పనితీరుపై నెలవారీగా నివేదికలు తెప్పించుకోనున్నారు టీడీపీ అధినేత చంద్రబాబు. రెండు వేర్వేరు బృందాలతో ప్రతి నెలా విడివిడిగా సర్వేలు చేయిస్తారు. ప్రతి నియోజకవర్గానికి కనీసం 10 మంది సభ్యులతో ఒక బ్యాక్ ఆఫీసును ఏర్పాటు చేస్తారు. ఆ కమిటీలు బూత్‌ల వారీగా గత మూడు ఎన్నికల ఫలితాలను విశ్లేషించి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తుంది. బూత్ కమిటీలు, యూనిట్, క్లస్టర్, నియోజకవర్గ ఇంఛార్జ్‌లు ఇలా నాలుగు దశల్లో అందరి పనితీరును కమిటీ సభ్యులు ప్రతి నెలా సమీక్షిస్తారు. ప్రతి నెల 8న గ్రామ కమిటీ, 12న మండల కమిటీ, 22న జిల్లా సమన్వయ కమిటీల సమావేశాలు నిర్వహించేలా షెడ్యూల్ రూపొందించారు.కొత్తగా తీసుకొస్తున్న ఈ వ్యవస్థ గురించి వారికి వివరించారు. నమూనాగా 15 నియోజకవర్గాలకు సంబంధించి రూపొందించిన నివేదికలపై ప్రజెంటేషన్ ఇచ్చారు. క్షేత్ర స్థాయిలో సమాచార సేకరణకు కొన్ని సర్వే బృందాలను అధినాయకత్వం ఏర్పాటు చేసుకుంది. ఈ బృందాలు పంపే సమాచారంతోపాటు వేరే మార్గాల ద్వారా కూడా వివరాలు తెప్పించుకుంటోంది. దాన్ని విశ్లేషించి నివేదికల తయారీకి టెక్నాలజీని వాడుతున్నారు. టీడీపీ ఇప్పటికే క్షేత్రస్థాయిలో 40 కుటుంబాలకు ఒక గృహ సాధికార సారథిని నియమించింది. బూత్ కమిటీలను ఏర్పాటు చేసింది అయిదు బూత్‌ల్ని ఒక యూనిట్‌గా, అయిదు యూనిట్‌లను ఒక క్లస్టర్‌గా విభజించింది. నియోజకవర్గంలో సుమారు 10 కస్టర్లు ఉంటాయి. నెలవారీ ఈ టెక్నాలజీ సాయంతో పనితీరు నివేదికలు రూపొందిస్తుంది. నియోజకవర్గ ఇంఛార్జ్, మండల పార్టీ అధ్యక్షుడు, క్లస్టర్ ఇన్‌చార్జి, యూనిట్ ఇన్‌చార్జి, బూత్ కమిటీ కన్వీనర్ వంటి నేతల పనితీరుపై రిపోర్టులు సిద్ధమవుతాయి. ఈ నిర్ణయంతో ఎన్నికల ముందు పార్టీ కమిటీల పనితీరు మెరుగుపడుతుందని చంద్రబాబు భావిస్తున్నారు. ఒకవేళ ఎక్కడైనా లోపం ఉంటే సరిదిద్దుకోవడానికి వీలుపడుతుంది అంటున్నారు. కొద్దిరోజుల్లో 175 నియోజకవర్గాల నివేదికలు తయారు చేయించే పనిలో ఉన్నారు. పోల్ మేనేజ్‌మెంట్ పకడ్బందీగా చేసేలా ప్లాన్ చేస్తోంది టీడీపీ.

## 55 రోజులు ఓపికపడితే వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం

ఇంటికి పంపించాలని ప్రజలు తహతహలాడుతున్నారని పొంగులేటి అన్నారు. అధికారమదంతో విర్రవీగుతున్న ప్రజా ప్రతినిధులను ఇంటికి పరిమితం చేయాలని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ వచ్చే ఎన్నికల్లో 25 నుంచి 30 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలను ఎందుకు మార్చాలని అనుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్‌కు కౌంట్‌డౌన్ ప్రారంభమైందని.. కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను ఇబ్బంది పెట్టినా అది ఇంకా 55 రోజుల మాత్రమేనని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్‌లో వర్గాల పేరుతో రోడ్డెక్కొద్దని ఆయన హితవు పలికారు. బీఆర్ఎస్ పార్టీ ఎన్ని కాంక్రీట్ గోడలు కట్టినా, జిత్తులు వేసినా, వేల కోట్లు ఖర్చు పెట్టినా కాంగ్రెస్ పార్టీ వ్యక్తే సీఎం అవుతారని పొంగులేటి జోస్యం చెప్పారు. ం91-9030035546

## వైఎస్ వివేకా హత్య కేసులో కీలక పరిణామం

అమరావతి / హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఈ కేసులో సాక్షిగా ఇచ్చిన వాంగ్మూలంలో కీలక విషయాలను చెప్పారు. షర్మిలను 259వ సాక్షిగా పేర్కొంటూ దర్యాప్తు సంస్థ సీబీఐ కోర్టుకు వాంగ్మూలం సమర్పించింది. గతేడాది అక్టోబర్ 7న దేశ రాజధాని ఢిల్లీలో వైఎస్ షర్మిల సీబీఐకి వాంగ్మూలం ఇచ్చారు. కేసు దర్యాప్తులో భాగంగా సీబీఐ సాక్షుల వాంగ్మూలాలు నమోదు చేసి జూన్ 30న న్యాయస్థానానికి సమర్పించింది. కోర్టు విచారణకు స్వీకరించడంతో ఈ వివరాలు తాజాగా వెలుగులోకి వచ్చాయి.

### హత్యకు పెద్ద కారణమే ఉంది

వివేకా హత్యకు కుటుంబ వ్యవహారాలు, ఆర్థిక వ్యవహారాలు కారణాలు కాదని పెద్ద కారణమే ఉందని వైఎస్ షర్మిల తన వాంగ్మూలం ఇచ్చారు. తన వద్ద ఆధారాలు లేవుగానీ, రాజకీయ కారణాలతోనే ఈ హత్య జరిగిందని ఆమె చెప్పారు. అవినాష్ కుటుంబానికి వ్యతిరేకంగా వివేకానంద రెడ్డి నిలబడటమే కారణం కావొచ్చని ఆమె అనుమానం వ్యక్తం చేశారు. 'వారికి అడ్డొస్తున్నారని మనసులో పెట్టుకొని ఉండవచ్చు. హత్యకు కొన్ని నెలల ముందు బెంగళూరులోని మా ఇంటికి చిన్నాన్న (వివేకా) వచ్చారు. కడప ఎంపీగా నన్ను పోటీ చేయాలని ఆయన అడిగారు. ఎంపీగా అవినాష్ పోటీ చేయొద్దని కోరుకుంటున్నట్లు చెప్పారు' అని వైఎస్ షర్మిల చెప్పినట్లు సీబీఐ సమర్పించిన చార్జిషీట్‌లో పేర్కొన్నారు. అవినాష్ రెడ్డికి టికెట్ ఇవ్వకుండా ఎలాగైనా జగన్‌ను ఒప్పిద్దామని వివేకానంద రెడ్డి తనతో అన్నారని వైఎస్ షర్మిల చెప్పారు. అయితే, జగన్‌కు వ్యతిరేకంగా వెళ్లాలని ఆయన ఉద్దేశం కాదని జగన్‌ను కచ్చితంగా ఒప్పించగలననే ధీమాతో ఆయన మాట్లాడారని ఆమె వెల్లడించారు. 'జగన్ నాకు టికెట్ ఇవ్వరని తెలుసు. అందువల్ల ఎంపీ చేసేందుకు మొదట అంగీకరించలేదు. చిన్నాన్న పదే పదే ఒత్తిడి చేయడంతో సరే అన్నాను' అని షర్మిల తన వాంగ్మూలంలో పేర్కొన్నారు. వివేకానందరెడ్డి తానే ఎంపీగా పోటీ చేయకుండా మీపై ఎందుకు ఒత్తిడి తెచ్చారని షర్మిలను సీబీఐ ప్రశ్నించింది. అప్పటికే ఎమ్మెల్సీగా ఓడిపోయిన కారణంగా, ఎంపీగా పోటీ చేసేందుకు ఆయన ఆసక్తి చూపకపోయుండవచ్చు అని ఆమె అభిప్రాయపడ్డారు. విజయమ్మపై వివేకా పోటీ చేశాక కొంతదూరం పెరిగిందని, ఆ కారణంగా తనకు ఎలాంటి టికెట్ దక్కకపోవచ్చని వివేకా భావించారని షర్మిల చెప్పారు. 'ఎమ్మెల్సీగా చిన్నాన్న ఓటమికి నాకు తెలిసినంతవరకు అవినాష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కొందరు సన్నిహితులే కారణం. కుటుంబంలో అంతా బాగున్నట్లు బయటకు కనిపించినా లోపల కోల్డ్ వార్ ఉండేది' అని షర్మిల తన వాంగ్మూలంలో పేర్కొన్నారు.

## మరో అల్పపీడనం.. వర్షాల జాతరే

అవుతుందని వాతావరణ శాఖ అధికారులు చెప్తున్నారు. అయితే ఒడిశా తీర ప్రాంతాన్ని ఆనుకుని వాయవ్య బంగళాఖాతంలో ఇప్పటికే ఓ అల్పపీడనం ఏర్పడగా ఇది పశ్చిమ వాయవ్య దిశగా పయనించే అవకాశం ఉన్నట్లు భారత వాతావరణ విభాగం వెల్లడించింది. ఈ అల్పపీడనం ప్రభావంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో రానున్న మూడు రోజులు అంటే.. 22, 23, 24 తేదీల్లో భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పుకొచ్చింది. అయితే.. దీంతో పాటు జులై 24న బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనున్నట్లు ఐఎండీ అంచనా వేసింది. ఈ అల్పపీడన ప్రభావం కూడా తెలంగాణపై గట్టిగానే పడనున్నట్టు తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఈ అల్పపీడన ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం రెడ్ అలర్ట్ జారీ చేసింది. 13 జిల్లాలకు ఆరెంజ్, 10 జిల్లాలకు ఎల్లో అలర్ట్ చేసింది. భారీ వర్షాలతో పాటు గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నట్లు హెచ్చరించింది. వృద్ధులు, చిన్నపిల్లల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. మంచిర్యాల, కుమురం భీం ఆసిఫాబాద్, భూపాలపల్లి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.హైదరాబాద్ నగరంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురుస్తుందని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొంది. ఈ నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. అత్యవసరమైతేనే బయటకు రావాలని ప్రజలను అధికారులు హెచ్చరించారు. ఇప్పటికే జీహెచ్ఎంసీ పరిధిలోని విద్యాసంస్థలు, కార్యాలయాలకు రెండు రోజుల పాటు సెలవులు ప్రకటించింది.ఇదిలా ఉంటే రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలతో పాటు ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటితో తెలంగాణ ప్రాజెక్టులు జలకళ సంతరించుకున్నాయి. భద్రాచలం వద్ద గోదావరికి వరద పోటెత్తడంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక కూడా జారీ చేశారు. తీర ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు సహా, వివిధ అంశాలపై సచివాలయంలో సీఎం కేసీఆర్ సమీక్షించారు. రెండు మూడు రోజులుగా రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలు, సహాయక చర్యలపై సమీక్షించారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని గోదావరి పరివాహక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండటంతో.. ఆయా ప్రాంతాల్లో పరిస్థితిపై అధికారులతో సీఎం కేసీఆర్ చర్చించారు. ఇప్పటికే ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రి పువ్వాడ అజయ్‌తో ఫోన్‌లో మాట్లాడిన సీఎం కేసీఆర్ భద్రాచలం వద్ద పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వరద పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

# మణిపూర్‌లో మరో ఘటన

ఇటీవల ఇద్దరు మహిళలను బట్టలు లేకుండా నగ్నంగా ఊరేగించి.. సామూహిక అత్యాచారం చేసిన ఘటన దేశవ్యాప్తంగా తీవ్రంగా చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో తాజాగా మరో ఘటన వెలుగులోకి వచ్చింది. ఓ వ్యక్తి తలను అత్యంత దారుణంగా నరికేసి.. కంచెకు వేలాడదీసిన వీడియో ఒకటి ప్రస్తుతం వైరల్‌గా మారింది. దీంతో మణిపూర్‌లో ఇలాంటి ఘటనలు ఇంకెన్ని జరిగాయోననే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.ఇప్పటికే తీవ్ర ఉద్రిక్తతలు, హింసాత్మక ఘటనలు జరుగుతున్న మణిపూర్‌లో మరో షాకింగ్ ఘటన బయటికి వచ్చింది. వ్యక్తిని తలను వేలాడదీసిన ఘటన బిష్ణుపూర్ జిల్లాలో జరిగినట్లు తెలుస్తోంది. జులై 4 వ తేదీ అర్ధరాత్రి కుకీ, మెయితీ వర్గాల మధ్య ఘర్షణలు చోటు చేసుకున్నాయి. ఇందులో కుకీ తెగకు చెందిన నలుగురు వ్యక్తులను మెయితీ వర్గానికి చెందిన వారు అత్యంత దారుణంగా హత్య చేశారు. ఇందులో డేవిడ్ థీక్ అనే వ్యక్తి తలను నరికి మొండెం నుంచి వేరు చేశారు. అంతటితో ఆగకుండా అనంతరం అక్కడ వెదురు కర్రలతో చేసిన కంచెకు డేవిడ్ థీక్ తలను వేలాడదీశారు. దీనికి సంబంధించిన వీడియో ఒకటి ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో అసలు విషయం బయటికి వచ్చింది.అయితే ఘర్షణలు చెలరేగడంతో మణిపూర్‌లో మే 3 వ తేదీ నుంచి ఇంటర్నెట్‌ను నిలిపివేశారు. దీంతో అప్పటి నుంచి జరిగిన ఘటనలను స్థానికులు రికార్డ్ చేశారు. అయితే ఇటీవల ఇంటర్నెట్ సర్వీసులు పునరుద్ధరించడంతో మే 3 వ తేదీ నుంచి జరిగిన ఘటనలకు సంబంధించిన వీడియోలను స్థానికులు సోషల్ మీడియాలో ఉంచడంతో అవి వైరల్‌గా మారుతున్నాయి. దీంతో మణిపూర్‌లో జరిగిన ఆకృత్యాలు ఒక్కొక్కటిగా బయటికి వస్తున్నాయి. ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి అనంతరం అందులో ఒక మహిళపై సామూహిక అత్యాచారం చేసిన ఘటన బుధవారం బయటికి రావడంతో దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళనలు వ్యక్తం అయ్యాయి. మళ్లీ తాజాగా మరో సంఘటన వెలుగులోకి రావడంతో పరిస్థితులు తీవ్రంగా మారాయి.మణిపూర్‌లో మెజారిటీలుగా ఉన్న మెయితీలకు ఎస్టీల్లో కలపాలన్న ప్రతిపాదనతో మెయితీ, కుకీ వర్గాల మధ్య ఘర్షణలు ప్రారంభమయ్యాయి. దీనికి వ్యతిరేకంగా కుకీలు మే 3 వ తేదీన భారీ నిరసన ర్యాలీకి పిలుపునిచ్చారు. అయితే ఈ నిరసన ర్యాలీపైకి మెయితీ వర్గానికి చెందిన కొంతమంది అల్లరి మూక రాళ్ల దాడులు చేయడంతో మణిపూర్‌లో శాంతి భద్రతలు అదుపు తప్పాయి. అప్పటి నుంచి మణిపూర్ మొత్తం అట్టుడికిపోతోంది. మణిపూర్ లో చెలరేగిన ఈ హింసాత్మక ఘటనల్లో ఇప్పటివరకు దాదాపు 200 మంది చనిపోయినట్లు తెలుస్తోంది. వేలాది ఇళ్లు ధ్వంసం కావడంతో ఎంతోమంది నిరాశ్రయులై ప్రభుత్వ శిబిరాల్లో ఆశ్రయం పొందుతున్నారు.

### కుర్తున్న వర్షాల పట్ల

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి**



**పెద్దపల్లి (ప్రశ్న న్యూస్)** గత రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా శుక్రవారం రోజు ఉదయం పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లి వద్ద గల జాతీయ రహదారిపై వివిధ వార్డుల్లో శిధిల వ్యవస్థలో ఉన్నటువంటి ఇండ్లను చైర్ పర్సన్ ,మున్సిపల్ కమిషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ గత రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా పెద్దపల్లి పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శిధిల వ్యవస్థల్లో ఉన్నటువంటి ఇండ్లలో ఉన్న ఇంటి యజమానులకు ఇది వరకే ఖాళీ చేయవలసిందిగా నోటీసులు జరిచేసామని, శిధిల వ్యవస్థలో ఉంటున్నటువంటి ఇంటి యజమానులను పరామర్శించి పునరావాస కేంద్రాలకు తరలించడం జరుగుతుందని దయచేసి ఇంటి యజమానులు అత్యవసర పరిస్థితులైతే తప్ప బయటకు వెళ్లరాదని పాఠశాలలకు సెలవుల కారణంగా పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని కరెంటు తీగలు స్తంభాలు ఉన్నటువంటి వద్ద,పట్టణ ప్రజలు జాగ్రత్త వహించాలని రానున్న రెండు మూడు రోజులు వర్షాలు ఉన్నందున మా మున్సిపల్ సిబ్బంది, మా మున్సిపల్ కౌన్సిల్ ఎటువంటి పరిస్థితులైన ఎదురుకోవడానికి సిద్ధంగా ఉన్నామని దయచేసి పట్టణ ప్రజలు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా గాని మా మున్సిపల్ అత్యవసర ఫోన్ నెంబర్ 9988556162 సంప్రదించగలరని అన్నారు. ఈసందర్భంగా పోలీసు వారికి,మున్సిపల్ శానిటేషన్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు గాదె మాధవి,సరేష్ బాబు,షాహీధ సబీర్ ఖాన్,కొలిపాక శ్రీనివాస్, భూతగడ్డ సంపత్, మున్సిపల్ మేనేజర్ శివప్రసాద్ ,టౌన్ ప్లానింగ్ అధికారి అభినవ్ ,ట్రాఫిక్ సిఐ సత్యనారాయణ ,పెద్దపల్లి ఎస్ఐ మహేందర్ యాదవ్ ,జూనియర్ అసిస్టెంట్ అరెపల్లి సురేందర్ ,సానిటరీ ఇన్స్పెక్టర్ రామ్మోహన్ రెడ్డి, సదానందం, మున్సిపల్ సిబ్బంది సతీష్ ,శంకర్,భూమేష్,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# బెల్లం సరఫరాదారుకు లక్ష రూపాయల జరిమానా

**- రామగుండం ఎక్సైజ్ సీఐ సుంకరి రమేష్**



**పెద్దపల్లి (ప్రశ్న న్యూస్)** రామగుండం,గుడుంబా తయారీలో వినియోగించే బెల్లంను అక్రమంగా సరఫరా చేసే జీడి నగర్ పాలకుర్తి మండలానికి చెందిన సంపంగి కుమార్ లక్ష రూపాయల జరిమానా ను శుక్రవారం రామగుండం ఎక్సైజ్ అధికారులకు చెల్లించారు. వివరాల్లోకి వెళితే జీడి నగర్ కు చెందిన సంపంగి కుమార్ కొంతమందితో కలిసి ముఠాగా ఏర్పడి మహారాష్ట్రలోని వీరుర్ నుండి బెల్లాన్ని అక్రమంగా రైలులో సరఫరా చేసి జీడీ నగర పరిసర ప్రాంతాల్లో గుడుంబా తయారీదారులకు అమ్మేవాడు. ఈ సమాచారం అందుకున్న రామగుండం ఎక్సైజ్ అధికారులు ఈ సంవత్సరం జనవరి 1న మాటువేసి సంపంగి కుమార్ తో పాటు మరో ఐదుగురిని అక్రమ రవాణాలో పట్టుకొని అరెస్టు చేసి మూడు బైకులు సీజ్ చేశారు. సత్ప్రవర్తన కోసం అధికారులు వారందరినీ రామగుండం తాసిల్దార్ ముందర బైండోవర్ చేశారు. అయినప్పటికీ తన ప్రవర్తన మార్చుకోకుండా సంపంగి కుమార్ మరికొంతమందితో ముఠాగా ఏర్పడి బెల్లం అక్రమ రవాణా కొనసాగించారు. దీంతో ఎక్సైజ్ అధికారులు మరింత పకడ్బందీగా ప్రణాళిక రచించి మే 26న ఆయనతో పాటు మరో నలుగురిని అరెస్టు చేసి నాలుగు క్వింటాళ్ల బెల్లాన్ని స్వాధీనం చేసుకున్నారు. బైండోవర్ ఉల్లంఘించిన విషయాన్ని తహసీల్దార్ పాలకుర్తి గారి ముందర ఉంచగా వారు సంపంగి కుమార్ కు లక్ష రూపాయల జరిమానా విధించారు. జరిమానా చెల్లించడానికి పలుమార్లు సమయం పొడిగింపు కోరిన సంపంగి కుమార్ శుక్రవారం లక్ష రూపాయల జరిమానా బ్యాంకు చలానా రూపంలో కట్టి ఎక్సైజ్ అధికారులకు అందజేశారని ఎక్సైజ్ సీఐ షుగర్ రమేష్ బాబు తెలిపారు.

### ఆర్డీఎస్ కుడి కాలువ నిర్మాణాన్ని

# విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం

**కోసిగి** రాజోలిబండ డైవర్షన్ స్కీంకు కుడి కాలువ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి రైతులకు సాగునీరు, తాగునీరు అందించాలని సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. గిడ్డయ్య జిల్లా సహాయ కార్యదర్శి మున్నెప్ప రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు ఆర్డీఎస్ కుడి కాలువను సీపీఐ జిల్లాబృందం సందర్శించారు. ఈ సంధ్బంగా వారు మాట్లాడుతూ ఆర్డీఎస్ ద్వారా మంత్రాలయం, ఏమ్మిగనూరు, కోడుమూరు నియోజకవర్గంలోని సుమారుగా 40 వేల ఎకరాలు సస్యశ్యామలం అవుతాయని వారు అన్నారు. అయితే గత ప్రభుత్వ హయాంలో 1985 కోట్ల రూపాయలు అంచనా వేసి నిధులు మంజూరు చెయ్యడం జరిగింది. దీనిని నాగార్జున కన్స్ట్రక్షన్ కంపెనీ వారు 1631 కోట్ల రూపాయల వ్యయంతో టెండర్ల ఒప్పదం చేసుకొని 1300కోట్ల పనులు ప్రారంభిస్తే ఈ రాష్ట్ర ప్రభుత్వం 13రూపాయిలు కూడావిడుదలచేయలేకపోయారని దానివల్లపనులుపూర్తి గానిలిచిపోయాయని వారు తెలిపారు

## కంటోన్మెంట్లో నాలాలను
# పరిశీలించిన సిఇఓ మధుకర్



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా కంటోన్మెంట్ యంత్రాంగం అప్రమత్తంగా ఉందా, లేదా అంటూ, లోతట్టు ప్రాంతాల్లోని నీరు నిల్వ ఉన్న ప్రాంతంలోపర్యటిస్తూ కాలనీ వాసులను వర్షల కారణంగా ఎదుర్కొంటున్న సమస్యల్ని అడిగి తెలుసుకుంటున్నారు కంటోన్మెంట్ బోర్డు సిఇఓ మధుకర్ నాయక్.ఆరో వార్డులో తలెత్తిన మౌలిక సమస్యలు, కాలనీలో నాలలుఇరుకుగా మారడంతో ప్రతి సంవత్సరం వర్షాకాలంలో తప్పని తిప్పలు అంటూ ఆవేదనా వ్యక్తం చేస్తున్నారు ప్రజలు.వర్షకాలం సమీపిస్తున్న జాగ్రత్తలుపాటించకపోవడంతోనే ప్రస్తుతం ఇబ్బందులు పడుతున్నాం అంటూ పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.ముఖ్యంగా ఎగువన కురుస్తున్న వర్షాలకు దిగువన వున్న నాలలో ప్రమాదస్థాయి లో నీరు ప్రవహిస్తోంది, సరిహద్దుల్లో సమస్యలు కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న నాల పరివాహక ప్రాంతాల్లో ప్రజలుప్రాణాలు అరచేతిలోపెట్టుకొని భయం గుప్పిట్లో బతుకునినెట్టుకొస్తున్నారు.బిఆరెఎస్ ఆరో వార్డు మాజీ సభ్యులు పాండు యాదవ్ స్థానిక సమస్యలు సిఇఓ మధుకర్ నాయక్ కి వివరించారు.మూడు రోజులుగా కురుస్తున్న జడివానకు రామన్న కుంట పుల్ గా నిండి, దిగువన ఉన్న కాలనీలో ఉన్న ఇండ్లల్లో కి నీరుచేరిన దృశ్యాలు గమనించిన అధికారులు భవిష్యత్తులో ఇలాంటి తప్పిదాలు పునరావృతం కాకుండా చర్యలుతీసుకోవాలని బోర్డు సిఇఓ మధుకర్ నాయక్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ చీఫ్ కంటోన్మెంట్ ఇంజనీర్, హెల్త్ సూపరింటెండెంట్ మహ్మద్ అఫ్జల్,ఆరో వార్డు అసిస్టెంట్ ఇంజనీర్ కృష్ణ సాగర్, మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి ఘనస్వాగతం

**తిరుపతి** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి శుక్రవారం ఉదయం ఐదవ విడత వై.యస్.ఆర్ నేతన్న నేస్తం రాష్ట్ర స్థాయి కార్యక్రమం తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణం నుండి కంప్యూటర్ బటన్ నొక్కి నేరుగా రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోని అర్హులైన లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు జమ చేయనున్న నేపథ్యంలో ఉదయం 9.40 గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న గౌ. ఆం.ప్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వారికి ఘన స్వాగతం లభించింది. వీరి వెంట రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఉన్నారు. రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి వర్యులు శ్రీ పెద్ది రెడ్డి రామ చంద్రా రెడ్డి, రాష్ట్ర క్రీడా సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా, ఎమ్మెల్సీలు సిపాయి సుబ్రమణ్యం,, భరత్, తిరుపతి జిల్లా కలెక్టర్ కె వెంకటరమణారెడ్డి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత, స్థానిక ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ శిరీష, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి, శ్రీకాళహస్తి ఆర్డీవో రామారావు, డి ఐ జి అమ్మిరెడ్డి, రేణిగుంట, ఏర్పేడు తాసిల్దారులు , తదితరులు గౌ. ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.అనంతరం ఉదయం 9.55 గం. లకు వెంకటగిరి బహిరంగ సభలో పాల్గొనుటకు ముఖ్యమంత్రి హెలికాప్టర్ లో బయల్దేరి వెళ్ళారు.

# జూలై 26న తిరుమలలో పల్లవోత్సవం

**తిరుమల** మైసూరు మహారాజు జన్మించిన ఉత్తరాభాద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని టీటీడీ జూలై 26వ తేదీన పల్లవోత్సవం నిర్వహించనుంది.ఇందులో భాగంగా సహస్రదీపాలంకారసేవ అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారు ఊరేగింపుగా కర్ణాటక సత్రానికి వేంచేపు చేస్తారు. కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు, మైసూరు సంస్థానం ప్రతినిధులు స్వామి, అమ్మవార్లకు ఆహ్వానం పలికి ప్రత్యేక హారతి సమర్పిస్తారు. మైసూరు మహారాజు జ్ఞాపకార్థం దాదాపు 300 సంవత్సరాల నుండి తిరుమలలో పల్లవోత్సవం జరుగుతోంది. మొదట్లో ఈ ఉత్సవాన్ని తోటోత్సవం అనేవారు. ఈ ఉత్సవంలో కర్ణాటక సత్రాలకు విచ్చేసిన స్వామి, అమ్మవార్లకు పూజలు నిర్వహించి, నైవేద్యం సమర్పించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేస్తారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

**పిఠాపురం** కాకినాడ జిల్లా పిఠాపురం 216వ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. సమ్మంగి దుర్గ ప్రసాద్ (24) అను ద్విచక్ర వాహనదారుడు అగ్రహారం నుండి రాయవరం వైపుగా వెళ్లే జంక్షన్ దాటుతుండగా కత్తిపూడి నుంచి కాకినాడ వైపుగా వెళ్తున్న కారు అతివేగంతో వచ్చి ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనదారుడైన దుర్గ ప్రసాద్ కు తీవ్ర గాయాలయ్యాయి.స్థానికులు సహాయంతో వైద్యం నిమిత్తం దుర్గా ప్రసాద్ ను కాకినాడ ఆస్పత్రికి తరలించారుయాక్సిడెంట్ అనంతరం కారుకు సంబందించిన వ్యక్తులు పరార్ కాగా పోలీసులు కేసు నమోదు చేసి కారును స్టేషన్ కు తరలించి దర్యాప్తు చేపడుతున్నారు.అధికారులు నిర్లక్ష్యం వలనే అక్కడ తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆందోళనకు దిగారు. ప్రమాదాలను నివారించేందుకు అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని రోడ్డుపై బైఠాయించారు. రాత్రి అయితే చాలు అక్కడ విద్యుత్ దీపాలు లేక ప్రమాదాలకు నిలయంగా మారుతుందని వాపోయారు .పోలీసుల సర్ది చెప్పడంతో ఇకనైనా సంబంధిత అధికారులు మేల్కొని ప్రమాదాలను నివారించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు..

# పాఠశాలలో మధ్యాహ్న భోజనం తిని అస్వస్థత గురైన 30 మంది గిరిజన బాలికలు

**- ముగ్గురి పరిస్థితి విషమం.**

**- పలాస ప్రభుత్వాసుపత్రికి తరలించిన సిబ్బంది**

**శ్రీకాకుళం** మందస మండలం బుడంబో గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం సుమారు 30 మంది విద్యార్థినిలు అస్వస్థకు గురయ్యారు. విషయాన్ని గమనించిన ఉపాధ్యాయులు తోటి విద్యార్థులు అస్వస్థకు గురైన విద్యార్థినిలను సమీపంలో ఉన్న ఆసుపత్రికి తరలించారు. కాగ ముగ్గురు విద్యార్థుల పరిస్థితి విషమంగా ఉంది. దీంతో వారిని పలాస ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. విద్యార్థులు అస్వస్థకు గురికావడానికి ప్రధాన కారణం తెలియ రాలేదు.

# చెముడులంకలో తాటాకు ఇల్లు దగ్ధం

కొత్తపేట నియోజక వర్గం ఆలమూరు మండలం లంక గ్రామాల ముఖ్య కేంద్రమైన చెముడులంకలో శుక్రవారం మధ్యాహ్నం జరిగిన అగ్ని ప్రమాదంలో తాటకిల్లు పూర్తిగా దగ్ధమవ్వగా ముత్తాబత్తుల వీర్రాజు, ముత్తాబత్తుల చిన్న రెండు కుటుంబాలు కట్టు బట్టలతో మిగిలి నిరాశుృలయ్యారు. స్థానికులు మండపేట అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు సంఘటన స్థలానికి చేరుకొని మంటలు పక్క గృహాలకు వ్యాపించకుండా చర్యలు చేపట్టారు. ఆస్తి నష్టం సుమారు రూ. 3 లక్షలు ఉంటుందని అంచనా వేశారు.

మండల వైకాపా కోఆర్డినేటర్, గ్రామ సర్పంచ్ తమ్మన శ్రీనివాసు కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డికి ప్రమాద విషయం తెలపడంతో హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ 15 వేలు, 50 కిలోల బియ్యం, నూతన వస్త్రాలు, వంట పాత్రలను తక్షణసాయంగా అందించారు. అలాగే ఆ గ్రామ సర్పంచ్ తమన శ్రీనివాసు మరో రూ 5 వేలు, 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. అలాగే బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుండి పలు విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట తాసిల్దార్ ఐపి శెట్టి, పంచాయతీ కార్యదర్శి యు రేణుక, దొండపాటి వెంకటేశ్వరరావు (బులిరెడ్డి), మాజీ సర్పంచులు బి వీర వెంకటరావు, నాగిరెడ్డి సత్యనారాయణ, అడబాల వీర్రాజు దొండపాటి చంటి, దొండపాటి శ్రీను, తమ్మన గోపాలకృష్ణ పలువురు పాల్గొన్నారు.

# ఎద్దుల కొట్లాటలో నలుగురికి గాయాలు

**అనంతపురం** అనంతపురంలోని రామ్ చంద్ర నగర్ లో ఉన్న పవిత్ర హైపర్ మార్ట్ ఎదురుగా రెండు ఎద్దుల కొట్లాట లో నలుగురికి గాయాలు, పలు బండ్లు ధ్వంసం అయినట్లు తెలుస్తోంది.హైపర్ మార్ట్ ఎదురుగా రెండు ఎద్దుల కుమ్మలాటలో ఒక తోపుడు బండి కిందకు పడిపోయింది. నలుగురికి స్వల్పంగానే గాయాలు అవడంతో డాక్టర్ లు టీ టి ఇంజక్షన్ లు వేసినట్టుగా తెలుస్తోంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కుప్పంలో గెలుపు మాదే

**కుప్పం** చిత్తూరు జిల్లా కుప్పంలో స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటామని, రాబోయే ఎమ్మెల్యే ఎన్నికలలో కుప్పం అభ్యర్థి భరత్ సునాయాసంగా గెలుస్తారని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబు తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలంటే పోటీ చేయాలని అన్నారు. రాష్ట్రంలో భరత్ దీటైన నాయకుడుగా ఎదుగుతాడని పెద్దిరెడ్డి స్పష్టం చేశారు.చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 60 లక్షల దొంగ ఓట్లను చేర్చారని అన్నారు. కుప్పంలో ఇప్పటికే 17 వేల దొంగ ఓట్లను తొలగించామని మరో 26 వేల దొంగ ఓట్లను అధికారులు పరిశీలిస్తున్నారని స్పష్టం చేశారు.

# నర్సీపట్నంలో రహదారి విస్తరణకు శ్రీకారం

**అనకాపల్లి** నర్సీపట్నంలో ప్రధాన రహదారి విస్తరణ పనులకు శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని పార్టీల వారు పాత్రికేయులు సహకారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మున్సిపాలిటీలో తీర్మానం చేసిన ప్రకారం 100 అడుగులకు రహదారిని విస్తరిస్తున్నట్లు తెలిపారు. ఈ విస్తరణలో 250 మంది భవన యజమానులకు నష్టం జరుగుతున్నట్లు తెలిపారు.

# ముద్దుకు పోతే నాలిక తెగింది

**కర్నూలు** కర్నూలు జిల్లాలో ఓ భార్య భర్త నాలుక కొరికేసింది. భర్త ముద్దు పెట్టుకుందామని ప్రయత్నిస్తే.. భార్య రివర్స్‌లో ట్విస్ట్ ఇచ్చింది. తుగ్గలి మండలం ఎల్లం గుట్ట తండాలో జరిగింది ఈ ఘటన. గుంటూరు జిల్లాకు చెందిన తారాచంద్ నాయక్.. కర్నూలు జిల్లా తుగ్గలి మండలం చెందిన పుష్పవతిలు ప్రేమించుకున్నారు. ఇద్దరు పెళ్లి చేసుకోవాలని నిశ్చయించుకుని 2015లో ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు సంతానం ఉన్నారు.. వీరి కాపురం సజావుగా సాగింది.గత రెండేళ్లగా భార్యాభర్తలిద్దరు తరచుగా గొడవపడుతున్నారు. శుక్రవారం ఉదయం భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో ఏం జరిగిందో ఏమో భార్య ఒక్కసారిగా భర్త దగ్గరకు వెళ్లి నాలుకను కొరికేసింది. తారాచంద్ నాయక్ తీవ్రంగా గాయపడగా.. వెంటనే చికిత్స నిమిత్తం గుత్తి ఆసుపత్రికి వచ్చారు. పరీక్షించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు. ఈ ఘటనపై జొన్నగిరి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.తన భార్యను దగ్గరకు తీసుకునేందుకు ప్రయత్నిస్తే.. ఇలా నాలుక కొరికేసినట్లు భర్త తారాచంద్ నాయక్ ఆరోపించారు. భార్య ప్రవర్తన కొంతకాలంగా సరిగా లేదని.. అదే ఊరిలో మరో వ్యక్తితో సన్నిహితంగా ఉందని చెప్పుకొచ్చాడు. తన భార్య నుంచి ప్రాణహాని ఉందని.. తనను చంపేస్తుందేమోనని భయంగా ఉందన్నాడు. తన భార్యను చాలా బాగా చూసుకుంటున్నానని.. షాపులో పనిచేస్తూ నెలకాగానే జీతం డబ్బులు భార్యకే తెచ్చి ఇస్తున్నట్లు చెబుతున్నాడు.అవసరమైన సమయంలో తన తండ్రి కూడా నెలకు సరిపడా డబ్బులు వేస్తున్నాడని చెప్పుకొచ్చాడు. తన భార్య ఇలా చేయడం బాధగా ఉందని కన్నీళ్లు పెట్టుకున్నాడు.. తన పిల్లల పరిస్థితి ఏంటంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు న్యాయం చేయాలని కోరుతున్నాడు తారాచంద్ నాయక్.

# మంత్రి సబితాపై మండిపడ్డ కార్పోరేటర్ శ్రీవాణి

**రంగారెడ్డి** రంగారెడ్డి జిల్లా సరూర్ నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి మంత్రి సబితా ఇంద్రారెడ్డిపై మండిపడ్డారు. శుక్రవారం నాడు శ్రీవాణి కోర్టు కేసుల నేపథ్యంలో మహేశ్వరం కోర్టుకు హాజరయ్యారు. శ్రీవాణి మాట్లాడుతూ ఒక మహిళ అయి ఉండి నేనొక మహిళ అని చూడకుండా దౌర్జన్యంగా అక్రమంగా క్రిమినల్ కేసులు పెట్టడం నిజాయితీగా మీరు చేసే తప్పులు అక్రమాలు ,దౌర్జన్యం లు అడ్డుకుంటే మహిళ అని చూడకుండా కేసులా అని ప్రశ్నించారు...వర్షాలు పడుతున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు దీని పై స్పందిచండి అని ప్రజలకు తెలియజేస్తే కేవలం ప్రజల పక్షాన ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడినందుకు మరియు ప్రజలకు నిజాలు తెలియజేసినందుకు అధికారంలో ఉన్న మినిస్టర్ సబితా ఇంద్రారెడ్డి తన పదవిని అడ్డం పెట్టుకుని అధికార దుర్వినియోగానికి పాల్పడి నా పై కక్ష గట్టి తన అనుచరుల ద్వారా అనేకానేక దొంగ కేసులు బనాయించి నాపై 12 క్రిమినల్ కేసులు పెట్టడం జరిగి నీది అని ఆమె నాకు ఇచ్చిన అపురూపమైన కానుక ఇదని అన్నారు. నేను కోర్టుకి హాజరు అవ్వడం ఇదే మొదటిసారి, ఒక మహిళనైన నన్ను రకరకాలుగా వేధిస్తున్న సబితా ఇంద్రారెడ్డి కే ఈ ఘనత దక్కుతుందని అన్నారు. బాధ్యతాయుతమైన ప్రతిపక్ష పార్టీ నేతగా, ప్రజాప్రతినిధురాలిగా నేను ప్రజలకు నిజాలు చెబితే ....సోషల్ మీడియా ట్రోలింగ్, కేసులు, వేధింపులు... గురిచేస్తూ నాపై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతుందని ఆమె ధ్వజమెత్తారు నాపై ఎన్ని కేసులు అయిన పెట్టుకో నేను మాత్రం ప్రజల సమస్యలపై అనునిత్యం పోరాడుతూఉంటానని అన్నారు. ఇదేనా ప్రజాస్వామ్యం అంటే ప్రజలు మీ అధికార మదాన్ని తొక్కి పాతరేసి..... ఇంటికి సాగనంపే రోజు దగ్గరలోనే ఉందని అన్నారు

# ఎల్బీ నగర్ మెట్రో పనులు ప్రారంభించాలి

**హైదరాబాద్** ఎల్బీ నగర్ నుంచి హయత్ నగర్ మెట్రో పొడిగింపుపై భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలంగాణ సీఎం కేసీఆర్ కి లేఖ రాశారు. ఎల్బీ నగర్ నుండి హయత్ నగర్(అబ్దుల్లాపూర్మెట్) వరకు మెట్రో లైన్ పొడిగింపు అవసరం ఉంది. హైదరాబాద్ నగరం ఆవైపు వేగంగా విస్తరిస్తోంది. ఎంతోమంది ప్రజలు హయత్ నగర్ నుంచి ఎల్బీనగర్ వరకు వెళ్లి.. అక్కడి నుంచి మెట్రోకు వెళ్తున్నారు. ప్రయాణికులకు చాలా కష్టంగా ఉంటోంది. సాధారణ ప్రజలకు ముఖ్యంగా కార్యాలయాలకు వెళ్లేవారికి చాలా అసౌకర్యం కలుగుతోంది. ఈ లైన్ ను పొడిగించే యోచన ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపడానికి ముందుకు రావడం లేదు. రోజురోజుకీ వాహనాల రద్దీ పెరుగుతోంది. దీనివల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. పైగా, రోడ్ల నిర్వహణ సరిగ్గా ఉండడం లేదు. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మార్గంలోని జాతీయ రహదారి 65ను 6 లేన్లుగా మారుస్తోంది కేంద్రం. రానున్న రోజుల్లోవాహనాల రద్దీ మరింత పెరుగుతుంది. అప్పుడు ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్.. ఆ చుట్టుపక్కల ప్రజల ప్రయాణం మరింత దుర్భరంగా మారే అవకాశం ఉంటుంది. మెట్రో విస్తరణ జరిగితే ప్రయాణికులు సొంత వాహనాల వాడకం తగ్గించే ఛాన్స్ ఉంది. ఈ మార్గంలో మెట్రో విస్తరణపై కేంద్రం సానుకూలంగానే ఉంది. కేంద్ర గృహనిర్మాణ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మంత్రి హర్దీప్ పురి గారికి గతంలో లేఖ రాశాను. దీనిపై ఆయన స్పందించి రాష్ట్ర మున్సిపల్ శాఖకు ఫార్వర్డ్ చేశారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా దీనిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలి. కేంద్రానికి నేను రాసిన లేఖను, రాష్ట్రప్రభుత్వానికి ఢిల్లీ నుంచి వచ్చిన లేఖను కూడా మీకు పంపుతున్నా. ఈ విషయాన్ని పరిశీలించి వీలైనంత త్వరగా పనులు ప్రారంభించాలని కోరుతున్నాని అయన పేర్కొన్నారు.

# స్మారక చిహ్నాలు తొలగించవద్దు

**- అఖిలపక్ష నేతల సమావేశం**

**కడప** చరిత్రకు సజీవ సాక్ష్యాలుగా నిలుస్తున్న స్మారక చిహ్నాలు తొలగించే ఆలోచనను పాలకులు, అధికారులు సత్వరమే ఉపసంహరించుకోవాలని అఖిలపక్ష నేతలు డిమాండ్ చేశారు.కడప నగరంలోని హరిటవర్స్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కడప నగరం మాసాపేట ప్రాంతంలోని రోడ్డు వెడల్పు పేరిట దొరల గోరీలను కూల్చివేయాలనుకోవడంపై వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కడప నగర అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదని, అందుకు తమవంతు సహకారం కూడా ఉంటుందన్నారు. అలాగని భావితరాలకు వారసత్వంగా అందించాల్సిన స్మారక చిహ్నాలైన దొరల గోరీల కూల్చివేతకు తాజాగా సిద్ధమవడాన్ని తీవ్రంగా ఆక్షేపిస్తున్నామన్నారు.

217 సంవత్సరాల చరిత్ర ఈ దొరల గోరీలకు ఉందన్నారు. వంద సంవత్సరాలు దాటిన ప్రతి కట్టడం వారసత్వ సంపద కిందికి వస్తుందని, అలాంటి విలువైన వారసత్వ కట్టడాలకు వంద మీటర్ల దూరంలోనే ఏ నిర్మాణమైనా చేపట్టాలన్నారు. అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని యూరిపియన్ సెమిట్రీని, తామస్ మన్రో సమాధిని, కోస్తా జిల్లాల్లో డచ్ దేశస్తుల సమాధులను పరిరక్షిస్తూ పర్యాటక కేంద్రాలుగా కొనసాగిస్తుండగా, కడపలో మాత్రం కూల్చివేసేందుకు సిద్ధపడటం విచారకరమన్నారు. ఇప్పటికైనా అదికారులు తమ నిర్ణయాన్నిమార్చుకుని దొరల గోరీల ప్రాంతాన్ని అందంగా తీర్చిదిద్దే చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో ఆందోళనకు సిద్ధపడాల్సి ఉంటుందన్నారు.

## సమస్యకు నిలయంగా
# శేరిలింగంపల్లి రైల్వే అండర్ పాస్

**- దశాబ్దాలు గడుస్తున్న పరిష్కరించని ప్రభుత్వం - డాక్టర్ మాధవ రెడ్డి**







శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) జనసేన శేరిలింగంపల్లి, నియోజవర్గ ఇంచార్జ్ డాక్టర్ మాధవ రెడ్డి ఆధ్వర్యంలో లింగంపల్లి అండర్ పాస్ చందానగర్ అండర్ పాస్ బ్రిడ్జీలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేటిర్ ప్రొద్దున లేస్తే హైదరాబాద్ విశ్వనగరంగా తీర్చిదిద్దామని ప్రగల్భాలు పలికే ప్రభుత్వ పెద్దలు వాస్తవానికి సామాన్యులు, బీద, బడుగు బలహీన వర్గాల జీవన విధానాల్లో మెరుగు పడటం కోసం అయితే ఎటువంటి కృషి చేయడం లేదన్నారు. మన శేరిలింగం పల్లి నియోజక వర్గం నుండి అయితే పన్నుల రూపంలో రాష్ట్రంలో అధిక ఆదాయం మన నియోజకవర్గం నుండి చెల్లిస్తున్నాం, కాని శేరిలింగం పల్లి అభివృద్ధికి కేటాయించాల్సిన నిధులు అయితే ఏమాత్రం కేటాయించటం లేదు అన్నారు. మధ్యతరగతి ప్రజలకు కనీస అవసరాలను తీర్చటంలో కూడా ప్రభుత్వం పూర్తిగా విఫలమౌతున్నది. లింగంపల్లి చందానగర్ అండర్ పాస్ ల ద్వారా రోజుకు వేలాది మంది ప్రయాణిస్తున్నారు. అయితే వర్షాలు వచ్చినప్పుడల్లా రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతున్నదన్నారు. ఇదే విషయాన్ని వినతి పత్రాల ద్వారా ఇప్పటికే 4, 5 సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకు పోయినప్పటికీ, అధికార యంత్రాంగం మొద్దు నిద్ర వీడటం లేదన్నారు. వేసవి కాలం లో సైతం ప్రభుత్వ యంత్రాంగం దృష్టికి తీసుకు వెళ్ళినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించటం చూస్తే ప్రభుత్వానికి ప్రజల పట్ల ఉన్న శ్రద్ధ ఎంటో తేటతెల్లం అవుతుంది. ఎన్నికల సమయాల్లో కాకుండా ఇటువంటి సమయాల్లో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే నియోజకవర్గం అంతా తిరిగితే ప్రజలు సమస్యలు తెలుస్తాయని హితవు పలికారు. వెంటనే లింగంపల్లి చందానగర్ అండర్ పాస్ ల డ్రైనేజ్ వ్యవస్థను రిపేర్ చేయించి, శాశ్వత పరిష్కారం కొరకు ఆలోచనలు చేయాలని, ఈ సమస్యకు పరిష్కారాలను చూపాలని డిమాండ్ చేసారు. లేని యెడల రానున్న రోజుల్లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ శేరిలింగంపల్లి నాయకులు బి.అరుణ్ కుమార్, కళ్యాణ్ చక్రవర్తి, హనుమంతు నాయక్, పుష్ప, స్వామి ఇతర జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోదావరికి పెరుగుతున్న వరద ఉధృతి

**అమరావతి** గోదావరి నదికి వరద ఉధృతి పెరిగిందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. భద్రాచలం వద్ద నీటిమట్టం 43.9 అడుగులు, పోలవరం వద్ద 11.97 మీటర్లకు నీటిమట్టం నమోదయింది. ధవళేశ్వరం వద్ద ప్రస్తుత ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 8.48 లక్షల క్యూసెక్కులు. వరద ఉధృతిని విపత్తుల సంస్థ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది. గోదావరి పరీవాహక ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. సహాయక చర్యల్లో అధికారులకు సహకరించాలని సూచించింది.

## వర్షాల పట్ల నియోజకవర్గ
# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు**

**కోరుట్ల** గత మూడు రోజులుగాభారీ వర్షాలు కురుస్తున్న కారణంగా నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఓ ప్రకటనలో తెలిపారు... వర్షాలు మరో నాలుగు రోజులుపెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలుపుతున్నదని రైతులు అప్రమత్తంగా ఉండి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ వైర్లు వంటివి రైతులు తాకకుండా ఉండాలని అన్నారు. చెరువులలో చేపలు పట్టేవారు జాగ్రత్తగా ఉండాలని, వాహనదారులు వెళ్లే క్రమంలో స్లిప్ అయ్యే అవకాశాలు ఉంటుందని, హెల్మెట్ తప్పక ధరించాలన్నారు.. ఉరుములు మెరుపులు వచ్చే క్రమంలో చెట్ల వద్ద రైతులు ఉండకూడదన్నారు. అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావద్దన్నారు.వరద పారుతున్న వాగులు, చెరువుల వద్దకు వెళ్ళవద్దని పారుతున్న వాగులు దాటే ప్రయత్నాలు చేయవద్దని హెచ్చరించారు.. చిన్న పిల్లలు బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలన్నారు. కరెంటు స్తంభాలు వర్షాలతో తడిసి ఉంటాయని వాటిని ముట్టుకోవద్దని వర్షంలో విద్యుత్ శాఖ హెల్పర్లు, లైన్ మెన్ జాగ్రత్తగా మనం మత్తు చేయాలని సూచించారు.. పొలాలు , తోటల వద్ద పాములు,తేల్లు ఉండే అవకాశాలు ఉందని పొలాల వద్దకు వెళ్లే రైతులు జాగ్రత్తగా ఉండాలని, వర్షంలో ఎంజాయ్మెంట్ కోసం యువత ప్రాజెక్టుల వద్ద వెళ్లి ప్రాణాల మీద తీసుకోవద్దని సూచించారు.. లోతట్టు ప్రాంతంలో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులకు,ప్రజాప్రతినిధులు వెంటనే సమాచారం అందించాలని కోరారు.

# జనసేన పార్టీ నూతన కమిటీ నియామకం

**జగిత్యాల** జనసేన పార్టీ విస్తరణ పై దృష్టి సారించింది జగిత్యాల పట్టణ కమిటీ ఏర్పాటు పై నియోజకవర్గ ఇంచార్జీ బెక్కం జనార్ధన్ దృష్టి సారించారు.. అందులో భాగంగా జగిత్యాల పట్టణ అధ్యక్షుడిగా చింత సుధీర్,ఉపాధ్యక్షులు ఠాకూర్ కిరణ్ సింగ్ ,ప్రధాన కార్యదర్శిగా గట్ల శ్రీకార్ ను నియామకం చేసినట్లు బేక్కం జనార్ధన్ తెలిపారు. ఈ సందర్భంగా నూతన పట్టణ అధ్యక్షులు, కార్యదర్శులకు జనార్ధన్ పలు సలహాలు సూచనలు ఇచ్చారు. జనసేన పార్టీ సిద్ధాంతాలను, వ్యవస్థాపక అధ్యక్షుడుపవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజలలోకి బలంగా తీసుకెళ్లాలన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో పట్టణ పరిధిలో సమస్యలపై దృష్టి పెట్టాలని, ఎప్పటికప్పుడుపోరాడుదామని, త్వరలో వార్డు కమిటీల నియామకాన్ని చేపడుతామనిబేక్కం జనార్ధన్ పేర్కొన్నారు. తమ నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ నూతన అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు కృతజ్ఞతలు తెలిపారు.

## హలో మాదిగ
# ఛలో జగిత్యాల

**జగిత్యాల** ఈ నెల 27 న జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగే మాదిగల విశ్వరూప మహాసభ సన్నాహక సదస్సు కరపత్రం ఆవిష్కరించడం జరిగిందని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కన్వీనర్ దూమాల గంగారాం అన్నారు. శుక్రవారం స్థానిక గాంధీనగర్ లో పట్టణ ఇంచార్జ్ బొల్లారపు దివాకర్ మాదిగ ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించిన అనంతరం గంగారాం మాట్లాడారు. వర్గీకరణ అంతిమ పోరాటంలో పార్టీలకు అతీతంగా ప్రతి మాదిగ బిడ్డ, ఉపకులాలు ముందుకు రావాలని కోరారు. విశ్వరూప మహాసభను విజయవంతం చేయడానికి జిల్లాలోని అన్ని గ్రామాల్లో నిర్మాణం చేపట్టి ఈ కార్యక్రమ రూపకల్పన జరిగిందన్నారు. ఈ మహాసభకు మందకృష్ణ మాదిగ రానున్నారని దూమాల గంగారాం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ సురుగు శ్రీనివాస్, 11వ వార్డు యూత్ అధ్యక్షులు మల్యాల అనిల్ 12 వ వార్డు యూత్ అధ్యక్షులు నితిన్, రవి, మల్లేష్, చంద్రయ్య, రాజబాబు, రాజేష్, శివకృష్ణ, రవి, నిరజన్, రమేష్, బిమయ్య, రాజేష్, సాయికృష్ణ, వినీత్, శ్రీరామ్, నితిన్, బన్నీ, రాహుల్, రిషి, నివాస్, విఘ్నేష్, కిషోర్, రమేష్, విష్ణు, చరణ్, బన్నీ, సురేందర్, రవికుమార్, లడ్డు, బబ్లూ, అభి రామ్, చరణ్, అజయ్, శివ, అరుణ్ లు ఉన్నారు.

# తుర్కపల్లి మండలంలో ఎక్కడి సమస్యలు అక్కడే

- నియోజకవర్గ అభివృద్ధి పై గొంగిడి సునీతకు ఎందుకంత విపక్ష
- ఆలేరు నియోజకవర్గం అభివృద్ధిలో 20 ఏళ్లు వెనుకకు
- బడుగు బలహీన వర్గాలు అంటే అంత చులకనా
- బస్ స్టాప్ లో సీసీ రోడ్డు కూడా వేయించలేని దుస్థితిలో ఎమ్మెల్యే పాలన
- సమస్యను ఎత్తిచూపడంలో పూర్తిగా విఫలమైన ప్రతిపక్ష నేతలు





**యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)** ఆలేరు నియోజకవర్గంలో ప్రసిద్ధి చెందిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రం ఈ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ కు డోకా లేదు, ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి మాత్రం శూన్యంగా ఉందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత పాలనలో ఇక్కడి ప్రజల ఇబ్బందులు పట్టించుకోకుండా నియోజకవర్గంలో చాలా చోట్ల రోడ్లు డ్రైనేజీలు వైకుంఠధామాలు అభివృద్ధికి నోచుకోలేదని బడుగు బలహీన వర్గాల ఊర్లలో అభివృద్ధికి దూరంగా ఉన్నామని బడుగు బలహీన వర్గాల ఓట్లు మాత్రం ప్రభుత్వానికి కావాలి కానీ అభివృద్ధికి మేము నోచుకోలేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రెండు పర్యాయాలు భారాస పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొందిన నియోజకవర్గం వెనకనే ఉన్నామని రాష్ట్రంలో యాదగిరిగుట్ట కున్న పేరు ప్రఖ్యాతలు ఎంతగానో ఉన్న నియోజకవర్గం మాత్రం రాష్ట్రం మొత్తంలో పూర్తిగా వెనుకబడిందని గ్రామాల్లో వెళ్లాలంటే రోడ్డు సదుపాయాలు కూడా లేవని ఉన్న రోడ్లు గత 10 సంవత్సరాలలో ఇప్పటివరకు వేయించలేదని ఇది చూస్తే ఎమ్మెల్యే గొంగిడి సునీత పాలన ఎంత అధ్వాన్నంగా ఉందో ప్రజలే అర్థం చేసుకోవాలని ప్రతిపక్ష నాయకులు ఆరోపిస్తున్నారు. పేరుకు మాత్రమే అభివృద్ధిని చెప్పుకుంటారు తప్ప గ్రామాల్లో మాత్రం ఎక్కడా అభివృద్ధి లేదని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది అన్నట్లుగా మారిందని తుర్కపల్లి గ్రామంలో రోడ్లు గుంతలుగా మారి ఊరిలోకి పోవాలంటే చాలా ఇబ్బందిగా ఉందని ఈ ప్రాంతంలో ఎంపీటీసీ జడ్పిటిసి జిల్లా పరిషత్ చైర్మన్ లు పార్టీకి సంబంధించిన వాళ్ళు ఉన్న అభివృద్ధి మాత్రం ఏమాత్రం జరగలేదని తుర్కపల్లి బస్ స్టాండ్ చూస్తే సిగ్గు పోతుందని కనీసం 10 సంవత్సరాలలో సీసీ రోడ్డు కూడా వేయించలేని నాయకులు ఉండి ఎవరికి ఉపయోగమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. బస్టాండుకు ఉన్న పేరు కూడా రంగు పోయి ఉందని ఒక ఎమ్మెల్యే బస్టాండుకు కూడా రంగు వేయించలేని పాలన చేస్తున్నారు అంటే నియోజకవర్గ సమస్యలపై అసలు పట్టింపే లేదని ఇలాంటి వాళ్లకు ఓటు వేస్తే అభివృద్ధికి నోచుకోక నియోజకవర్గం 30 సంవత్సరాలు వెనుకకు వెళ్తుందన్నారు. ప్రభుత్వం మాత్రం తెలంగాణ రాష్ట్రం వచ్చాక గ్రామ గ్రామాలు అభివృద్ధి చెందాయని చెప్పుకోవడమే తప్ప ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్టు గ్రామాలు మాత్రం అభివృద్ధికి నోచుకోలేదని పార్టీ మళ్లీ టికెట్ గొంగడి సునీతకు ఇస్తే మాత్రం డిపాజిట్లు కూడా రావని కెసిఆర్ చేస్తున్న అభివృద్ధి పథకాలు ఆలేరు నియోజకవర్గ గ్రామస్థాయిలో అందకుండా బడా నాయకులు అడ్డుపడుతున్నారా.? ప్రభుత్వం చెప్పే మాటలు ఒక లెక్క ఎమ్మెల్యేలు చెప్పే మాటలు ఒక లెక్క ఉన్నాయని స్మశాన వాటిక లలో కనీసం నీళ్లు కరెంటు సౌకర్యాలు కూడా ఎమ్మెల్యే ఏర్పాటు చేయలేదని ఇక గ్రామాలలో రోడ్ల పరిస్థితి చెప్పుకుంటే సిగ్గు పోవడం ఖాయమని ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ఆలేరు నియోజకవర్గంలో ఎంతో పేరు ప్రఖ్యాతలు ఉన్న తుర్కపల్లి మండలం నే అభివృద్ధి చేయలేని



ఎమ్మెల్యే గొంగిడి సునీత ఇక గ్రామాలలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేదని అర్థమవుతుందన్నారు. ఇప్పటికైన ఎమ్మెల్యే గొంగిడి సునీత మా గ్రామాలను అభివృద్ధి చేయాలని గ్రామ ప్రజలకు సరైన మౌలిక వసతులు కల్పించాలని లేదంటే మాత్రం రాబోయే ఎలక్షన్ లో గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులను తిరగనియ్యమని ఈ సందర్భంగా తుర్కపల్లి మండలం ప్రజలు బహిరంగంగానే హెచ్చరించారు.

# వేణు స్వామి మీ జ్యోతిష్యం చాలిక

- చెప్పేటివన్నీ శ్రీరంగనీతులే
- మీరు గొప్ప పండితులైతే చెప్పేవన్నీ అసత్యాలైతున్నాయి ఏంది.?
- నీకు అంత శక్తి ఉంటే పేదవారిని గొప్పగా చేయి
- నీ నోటికి ఏది వస్తే అది మాట్లాడితే అదే జ్యోతిష్యమా.?
- హీరో రామ్ చరణ్ కి చెప్పిన మాటల్ని తప్పని ఒప్పుకొని వెనక్కు తీసుకోండి
- పబ్లిసిటీ కోసమే హీరో, హీరోయిన్ల జాతకాల పేర్లతో దోపిడా.?
- పూజలు, హెూమాల పేర్లతో కోట్లు కొల్లగొట్టడమే జ్యోతిష్య సంప్రదాయమా.?
- పేద మధ్య తరగతి ప్రజలంటే నీకు గిట్టదా.? వాళ్లకు జ్యోతిష్యం చెప్పవా.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రముఖ జ్యోతిష్య పండితుడిగా చెప్పుకుంటున్న వేణు స్వామి నీ జ్యోతిష్యం ఇక చాలునయ్యా అంటూ చిరంజీవి, రామ్ చరణ్ అభిమానులు పేర్కొంటున్నారు. వేణు స్వామి నీ మాటలు చాలు నీ జ్యోతిషాన్ని పక్కనపెట్టయ్యా అని విమర్శిస్తున్నారు. హీరో రామ్ చరణ్, ఉపాసనల పై వైరల్ అవుతున్న వీడియో తప్పుడు జ్యోతిష్యం కాదా.? వేణు స్వామి ఆత్మ విమర్శ చేసుకోవాలని రామ్ చరణ్ కి పిల్లలే పుట్టారని చెప్పిన నీవు రామ్ చరణ్ ఉపాసనలకు కి పాప పుట్టింది కదా.. హీరో, హీరోయిన్ ల ప్రముఖ రాజకీయవేత్తలపై కట్టు కథలు అల్లుకుంటూ లక్షలకు లక్షలు డబ్బులు వసూలు చేసే వేణు స్వామి దొంగ పూజలు చేస్తూ దొంగ మాటలు చెబుతూ ప్రజల్ని మోసగిస్తూ కోట్లకు కోట్లు గడించి ఒక వీఐపీగా చలామణి అవుతున్న నిజంగా నీ జ్యోతి శాస్త్రం పైన నీకు చిత్తశుద్ధి ఉంటే పేదలకు జ్యోతిష్యం చెప్పి వాళ్ల జీవితాలను ఉన్నత స్థాయికి తీసుకువచ్చి అప్పుడు నా జ్యోతిష్యం వల్ల చాలా మంది పేదలు ఉన్నత శిఖరాలకు ఎదిగారని గొప్పలు చెప్పుకున్న అర్థం ఉంటది. జ్యోతిష్యం పైన ప్రజలకు నమ్మకం ఏర్పడుతది. కానీ పనికిమాలిన నాలుగు యూట్యూబ్ ఛానల్ లలో నోటికి ఏది వస్తే అది చెప్పి రేటింగ్ పెంచుకోవడం నీ నీచ బుద్ధికి నిదర్శనమని అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు నీ దగ్గర జ్యోతిష్యం చెప్పించుకున్న బడాబాబులు ఎంతమంది.? నీ వద్దకు వచ్చినప్పుడు వారు ఏ స్థాయిలో ఉన్నారు. ప్రస్తుత వారి పరిస్థితి ఏమిటి.? అసలు నీ



జ్యోతిష్య నికి విలువ ఉన్నదా.? హీరో రామ్ చరణ్, ఉపాసనలకు నువ్వు చెప్పిన జ్యోతిష్యం అక్షరాల తప్పని బహిరంగంగా క్షమాపణ చెప్పాలని లేదంటే మిమ్మల్ని అడ్డుకుంటామని మీ ఆఫీస్ వద్ద ఆందోళనలు నిర్వహిస్తామని చిరంజీవి రామ్ చరణ్ అభిమానులు వేణు స్వామిని హెచ్చరించారు.

# బోయిన్పల్లి మార్కెట్లో ఫాగ్గింగ్‌తో ఫ్రాడ్ చేస్తుంది ఎవరు.?

- నెలకు లక్ష, లక్ష్యం చేరని సేవలు, ఇద్దరితో సరిపెడుతూ
- అందరిని ఇబ్బంది పెడుతుంది ఎవరు?
- అనుభవం లేని కాంట్రాక్టర్తో అన్ని సమస్యలే,
- వాటలో సగంఎవరికి పోతుంది ?
- దెయ్యం పడితే వదిలించు కోవచ్చు,
- దోమలతో ప్రాణాలే పోతున్నాయి రైతన్నల ఆవేదన
- యార్డు నలుమూలల చెత్త, అక్కడే దోమల బెడద.
- జ్వరాల కాలం, మార్కెట్లో జాగ్రత్తలు పాటించని అధికారులు.

కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) నగరంలో విస్తరంగా వర్షాలు కురుస్తున్నాయి. బంగాళఖాతంలో అల్పపీడనం ద్రోణి ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో తుఫాన్ గా మారి వానలు ఓ మోస్తరు భారీ నుంచి అతి భారీ వర్షాలు ఎడతెరిపి లేకుండా కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో నగరంలో చెత్తా

**చెదారం ఉన్న చోట సిజనబుల్** వ్యాధులు ప్రజలకు సొకే అవకాశం ఉందని వైద్యులు పేర్కొంటున్నారు. ఇక అసలు విషయానికి వస్తే డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కూరగాయల మార్కెట్లో దోమల బెడదకు రైతన్నలే మార్కెట్ యార్డు కు రావడం మానేశారు. అంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. కాలంతో సంబంధం లేకుండా సంవత్సరం పొడవునా దోమల నివారణ కోసం బోయిన్పల్లి మార్కెట్ అధికారులు ఫాకింగ్ కాంట్రాక్టు అనుభవం లేని వ్యక్తి అప్పజెప్పారు, అలాగే సదరు కాంట్రాక్టర్ అధికారులకు అడిగి నంత సమర్పిస్తున్నారా ? ఫాకింగ్పరికరం సహాయంతో ప్రతి రోజూ సాయంత్రం ఇద్దరు వ్యక్తులతో యార్డు మొత్తం ఫాకింగ్ చేయాల్సిన సదరు కాంట్రాక్టర్ సిబ్బంది, ఫాకింగ్ పరికరంలో పెట్రోల్, డీజిల్ , రసాయానాలు కలిగిన ఐదు లీటర్ల సామర్థ్యం కలిగిన మిషిన్లో టెండర్ లో పొందు పరిచిన విధంగా కాకుండా నాసిరకం రసాయానా ల ఇంధనంతో ( వట్టి పొగ తప్ప, దోమల పై ప్రభావం చూపే ఇంధనం కాదు) బోయిన్పల్లి మార్కెట్లో నాసిరకం పిచికారి చేస్తూ నెలకు లక్ష టార్గెట్ తో దూసుకుపోతున్న కాంట్రాక్టర్. ఇదిలా ఉంటే మార్కెట్లో కమీషన్ ఏజెంట్లు వివరణ మరోలా ఉంది. సాయంత్రం ఆరు దాటితే చాలు దోమలుగుంపులు గుంపులుగా దాడి చేస్తాయని ఎన్ని సార్లు సదరు కాంట్రాక్టర్కి, మార్కెట్ అధికారులకి, బాధ్యతలు చేపట్టిన నూతన పాలక

**మండలి కి కూడా ఫిర్యాదు చేసిన పట్టించుకున్న దాఖలా** లు లేవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యార్డులో మరో కమీషన్ ఏజెంట్ మార్కెట్ అధికారులు కాసులకు దాసోహం అయ్యి అనుభవం లేని కాంట్రాక్టర్తో విధులు నిర్వహిస్తున్నారని, చేసే పని పట్ల అవగాహన లేకపోవడం, గతంలో ఎక్కడా పనిచేసిన అనుభవం అస్సలు లేకపోవడం వల్ల నాసిరకం ఇంధనంతో మార్కెట్లో కృత్రిమ పొగతో కళ్లకు గంతలు కడుతున్న కాంట్రాక్టర్. ఈ నాసిరకం ఇంధనంతో శ్వాసకోశ సంబంధిత రుగ్మతలు చోటు చేసుకుంటున్నాయి అని రైతులు, హమాలీలు, గుమాస్తాలు, కమీషన్ ఏజెంట్లు

**వాపోతున్నారు. అసలు కిటుకు ఏమీటంటే మార్కెట్** అధికారులు ఉదయం వస్తారు, సాయంత్రం పోతారు, కాంట్రాక్టర్ కి సంబంధించిన సిబ్బంది ఫాకింగ్ పిచికారి చేసేటప్పుడు యార్డులో ఉండరు కాబట్టి సమస్యలు వారికి పట్టవు. బోయిన్పల్లి మార్కెట్ యార్డు సుమారు ఇరవై మూడు ఎకారాల్లో విస్తరించి ఉన్న విషయం తెలిసిందే, ఇంత పెద్ద మార్కెట్లో ఫాకింగ్ పిచికారి చేయాలి అంటే ఎంతలేదన్నా మూడు నుంచి నాలుగు గంటలు సమయం పడుతుందని నిపుణులు వారి అభిప్రా యాన్ని వ్యక్తం చేస్తున్నారు. కానీ మార్కెట్లో మాత్రం సాయంత్రం ఒకగంట పిచికారి చేసి చేతులు దులుపుకుంటున్నారు. యార్డులో దారులపై తిరుగుతూ, దుకాణాలు ముందు పిచికారి చేస్తూ సదరు కమీషన్ ఏజెంట్ కి సంబంధించిన చాటగాండ్లు గుమాస్తాలు లేక హమాలీలు షాపు లోపల ఫాకింగ్ చేస్తే దోమల నివారణ జరుగుతుందని చెప్పిన వారి మాటలను పాతర వేసి, విధులు ముగించుకొని చేతులు దులుపుకున్నారు. ఫాకింగ్ చేసే వ్యక్తులపై నిఘా పెట్టాల్సిన సెక్యూరిటీ గార్డులు . కానీ




ఇక్కడే అసలు ట్రిక్ ప్లే చేస్తున్నారు సదరు కాంట్రాక్టర్. గతంలో వేయింగ్ బ్రిడ్జి, ప్రస్తుతం సెక్యూరిటీ, ఫాకింగ్ కాంట్రాక్టర్ ఒక్కడే కావడంతోసమస్యల్ని సమాధి చేస్తూ సభ్యసమాజానికి తెలియ కుండా జాగ్రత్త పడుతున్నాడు. అసలు ఇంతపెద్ద అవినీతి దందా బోయిన్పల్లి మార్కెట్లో జోరుగా సాగుతున్న డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్, డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ మార్కెటింగ్ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తెనట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు దారి తీస్తోంది. ఇప్పటికైనా వ్యవసాయ శాఖ సెక్రటరీ, కమీషనర్ చొరవ తీసుకుంటే గాని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కూరగాయల మార్కెట్ పరిస్థితి చక్కబడదంటున్నారు కమీషన్ ఏజెంట్లు.



ఐటీ ఉద్యోగాల కల్పనలో

# బెంగళూరును దాటేశాం

- యంగ్ స్టేట్-సవాళ్లు అనే అంశంపై కేటీఆర్ ప్రసంగం
- తెలంగాణ కోసం దశాబ్దాల తరబడి పోరాటం సాగిందని వెల్లడి
- కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ సాధించుకున్నామని స్పష్టీకరణ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ సర్వతోముఖాభివృద్ధి చెందుతున్నదని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. సమగ్రత, సమీకృతి, సమతుల్య పురోగతిని సాధించిందని వివరించారు. ఎంసీఆర్, హెచ్ఆర్డీ ఇన్‌స్టిట్యూట్‌లో ఏర్పాటు చేసిన అభయ్ త్రిపాఠి స్మారకోపన్యాసం కార్యక్రమంలో మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ హైదరాబాద్ అభివృద్ధికి పాటుపడిన, పాటుపడుతున్న ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రతి జిల్లాలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఉన్న ఏకైక రాష్ట్రం తెలంగాణే అని చెప్పారు. తెలంగాణ ఏర్పడినప్పుడు భద్రత సహా అనేక విషయాల్లో ఎన్నో సంశయాలు ఉండేవని, కానీ, ఇప్పుడు ఇక్కడ అందరూ ప్రశాంత జీవనం సాగిస్తున్నారని మంత్రి కేటీఆర్ తెలిపారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలుగలేదని వివరించారు. సిద్దిపేట ఎమ్మెల్యేగా కేసీఆర్ ఉన్నప్పుడు ప్రతి ఇంటికి తాగునీరు అందించారని చెప్పారు. దాని స్ఫూర్తితోనే రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇంటికి తాగు నీరు అందించాలనే లక్ష్యం నుంచే మిషన్ భగీరథ ఏర్పడిందని వివరించారు. తెలంగాణలో 30 లక్షలకు పైనే వ్యవసాయ బోర్లు ఉన్నాయని, వీటికి కరెంట్ ఎక్కువపడుతున్నదని పేర్కొన్నారు. వ్యవసాయానికి నాణ్యమైన 24 గంటల కరెంట అందిస్తున్నామని తెలిపారు. ఐటీ రంగంలోనే పురోగతి సాధించామని, తెలంగాణలో ఐటీ ఎగుమతులు 2.41 లక్షల కోట్లకు చేరాయని వివరించారు. ఐటీ సెక్టార్‌లో ఉద్యోగాల కల్పనలో బెంగళూరును హైదరాబాద్ దాటేసిందని చెప్పారు. కాళేశ్వరం ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అని, ఇది ఉత్తర తెలంగాణను సస్యశ్యామలం చేసిందని కేటీఆర్ వివరించారు. వరి ధాన్యంలో తెలంగాణ దేశంలోనే టాప్‌లో ఉన్నదని అన్నారు. విభజన చట్టంలో పొందపరిచిన ఒక్క హా మీని కూడా కేంద్రం నెరవేర్చలేదని తెలిపారు. తెలంగాణకు నయా పైసా ఇవ్వలేదని ఆరోపించారు. కేంద్రానికి తెలంగాణ ఒక్క రూపాయి ఇస్తే 46 పైసలు మాత్రమే తిరిగి వస్తున్నాయని వివరించారు. కానీ, ఇక్కడి నేతలు కేంద్రం నుంచే నిధులు వస్తున్నాయని అబద్ధాలు చెబుతున్నారని ఆయన పేర్కొన్నారు.

# ఈసీఐఎల్ క్యాంటీన్‌లో పప్పులో పాము పిల్ల

- భయాందోళనలో ఉద్యోగులు
- నిర్లక్ష్యం వహిస్తున్న యజమాన్యం, సిబ్బంది
- ఆహార పదార్థాలలో ఎలుకలు, జిల్ల పురుగులు, సిగరెట్లు, బీడీలు సహజమంటా.?
- ఉద్యోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఈసీఐఎల్ యజమాన్యం
- పూర్తిస్థాయిలో విచారణ చేపించి కఠిన చర్యలు తీసుకోవాలని ఉద్యోగుల డిమాండ్
- ఇంత జరిగిన ఉద్యోగుల సమస్యలు పట్టించుకోని ఉద్యోగ సంఘాలు
- యజమాన్యంతో లోపాయికారి ఒప్పందాలు చేసుకున్న ఉద్యోగ సంఘాలు



కాప్రా (ప్రశ్న న్యూస్) ఈసీఐఎల్ కంపెనీ క్యాంటీన్లోని పప్పులో పాము రావడంతో ఉద్యోగులు ఆందోళనలకు చెందారు. ఈసీఐఎల్ సెంట్రల్ క్యాంటీన్ నుండి వండిన వస్తువులను చర్లపల్లి లోని ఈవీఎం సంస్థకి మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తారు. అయితే శుక్రవారం మధ్యాహ్నం ఈవీఎం క్యాంటీన్లో సిబ్బంది ఆహార పదార్థాలను ఉద్యోగులకు అందించే సమయంలో పప్పులో నుండి పాము పిల్ల బయటపడడంతో ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని బయటికి రాకుండా యజమాన్యం, సిబ్బంది జాగ్రత్త పడడంతో అప్పటికే భోజనాలు చేసి విషయం తెలుసుకున్న కొంతమంది ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కూడా ఈ క్యాంటీన్ వ్యవహారంలో అనేక అవకతవకలు జరిగినట్లు ఇదే కాకుండా ఎలకలు, బీడీలు, సిగరెట్లు, జిల్ల పురుగులు ఆహార పదార్థాలలో వస్తాయని నాణ్యత లేని ఆహారం అందిస్తున్నారని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. ఏదిఏమైనా వెయిలా మందికి భోజనం అందించే ఈసీఐఎల్ క్యాంటీన్ అధికారులు ఉద్యోగులు ఆహార పదార్థాల పట్ల నిర్లక్ష్యం వహించిన వారిని వెంటనే సస్పెండ్ చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. కంపెనీ యాజమాన్యంపై కూడా ఫుడ్ ఇన్స్పెక్టర్లు కేసు నమోదు చేయాలని పూర్తిస్థాయి విచారణ చేయించాలని ఉద్యోగులు కోరుతున్నారు.

## భారీ వర్షాలపై మంత్రి హరీష్ రావు సమీక్ష



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో వైద్యారోగ్య శాఖ సన్నద్ధత , ప్రజారోగ్య పరిరక్షణ విషయంలో తీసుకోవాల్సిన చర్యలపై ఆర్థిక, వైద్యారోగ్య మంత్రి హరీశ్ రావు సమీక్షించారు. "ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలి. సబ్ సెంటర్ స్థాయి నుంచి హైదరాబాద్ నగరంలోని ప్రధాన ఆసుపత్రుల వరకు వైద్య సిబ్బంది పూర్తి సంసిద్ధతతో ఉండి ఏ ఒక్కరికీ ఇబ్బంది కలగకుండా చూడాలి. ఎమర్జెన్సీ వైద్య సేవలు అందించే విషయంలో అవసరమైతే హెలికాప్టర్ సేవలు వినియోగించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ప్రజలకు నిరంతర వైద్య సేవలు అందించేందుకు గాను రాష్ట్ర స్థాయిలో 247 స్టేట్ లెవల్ కమాండ్ కంట్రోల్ సెంటర్ 040-24651119 ఏర్పాటు. 108, 102 వాహన సేవలు పూర్తి స్థాయిలో వినియోగించాలి. గర్భిణులు, డయాలసిస్ పేషెంట్లకు వైద్య సేవలు అందించే విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హాస్టళ్లలో ఆయా పరిధిలోని ఏఎన్ఎం, మెడికల్ ఆఫీసర్స్ వెళ్లి సందర్శించాలి. కలుషిత ఆహారంపై అవగాహన పెంచాలని మంత్రి హరీశ్ రావు అన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588